ప్రజాశక్తి

Vol. 3, no. 25

(Dec. 22, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 3, no. 25

(Dec. 22, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

0-2-0 Regd. No M. 4486

ప్రజాశక్తి

భారత కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 3 సంచిక 25 | : సంపాదకవర్గం : మద్దుకూరి చంద్రశేఖరరావు (సం) కంభంపాటి సత్యనారాయణ ★ పుచ్చలపల్లి సుందరయ్య తుమ్మల వెంకటరామయ్య చలసాని వాసుదేవరావు | బుధవారం 22-12-43

పీడిత ప్రజానీకానికి యుగోస్లావియా సందేశం

"జెనరల్ టిటో స్థాపించిన ప్రభుత్వం ప్రజాప్రభుత్వం-యుగోస్లోవియాలోని స్లావన్లు, క్రోట్లు, సెర్బులు, మొదలైనవి వివిధజాతులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వం....

" జనరల్ టిటో నాయకత్వం క్రింద స్వాతంత్ర్య సమరం సాగిస్తూన్న రెండు లక్షల యుగోస్లావ్ దేశభక్తులు ఎన్ని శత్రు సేనలను నిలదొక్కి ప్రతిఘటిస్తున్నారు ః ఇటలీ రంగంలో జనరల్ ఐసన్‌హోవర్ ఎన్ని శత్రుసేనలను ప్రతిఘటిస్తున్నాడో, ఇంచుమించు అన్నిశత్రు సేనలను ఎదుర్కొని పోరాడుతున్నారీ యోధులు. ఇలాంటి గెరిల్లా దళాలకు సంపూర్ణసహకారం చేయడం, మిత్ర రాజ్యాలకు మిలిటరీ రీత్యా చాల అవసరం. ఇందుకోసం జనరల్ మిహైలోవిచ్‌తో సంబంధం మానుకున్నా సరే. ఈ ప్రజాప్రభుత్వాన్ని కాదని పీటరురాజు తన చుట్టూవున్న దుర్భోధకులనే అంటిపెట్టుకొని ఉండే పరిస్థితుల్లోను; లేదా ఈ ప్రజాప్రభుత్వం రాచరికవాదాన్ని పూర్తిగా తృణీకరించే పరిస్థితుల్లోను. మిత్రరాజ్య ప్రభుత్వాలు పీటరు రాజునే ఇంకా బలపరిచినట్లయితే, అది ప్రజాస్వామ్యానికి నీళ్ళు వదలడమే అవుతుంది-" ఈ ఘాటయిన మాటలు 'న్యూస్టేట్సుమన్ అండ్ నేషన్' అనే బ్రిటిషుపత్రికలోనివి.

బ్రిటిషు ప్రభుత్వానికి తలలో నాలుకగా ఉన్న టైమ్సుపత్రిక యుగోస్లావియా పరిస్థితుల్ని గురించి ఈదిగువ అభిప్రాయాన్ని ప్రకటించింది.

"యుగోస్లావియా స్వాతంత్ర్యోద్యమ నాయకుల్ని, 'కమ్యూనిస్టులు, దౌర్జన్యవాదులు' అని ఆడిపోయడం అర్థంలేనిపని. చట్నిక్కులు (జనరల్ మిహైలోవిచ్ అనుచరులు) అనుకూలపరిస్థితులకోసం ఎదురుచూస్తున్నామంటూ ఇంతవరకు కాలం వెళ్ళబుచ్చారు. ఇప్పటి పరిస్థితుల్లో ఇలాచేయడం శత్రువుకు తోడ్పడడమే అవుతుంది."

మరోవిలేఖరి ఇలా అంటున్నాడు :

"పీటర్‌రాజు జనరల్ మిహైలోవిచ్‌ని, ప్రవాసంలో ఉన్న యుగోస్లావియా రాజకీయవేత్తల్లో ఇంకా అనేకుల్ని, వదలుకొని, జాతీయశక్తులతో ఒడంబడిక కుదుర్చుకోవడం ఉత్తమమని బ్రిటన్‌లోని బాధ్యతగల వర్గాలు అనుకుంటున్నాయి."

ఇంతేకాదు ఈనాడు - యుగోస్లావియాను గురించి పత్రికల్లోగాని, రేడియోలోగాని ఏవార్తవచ్చినా జనరల్‌టిటో సాగిస్తూన్న అమోఘస్వాతంత్ర్య పోరాటాన్ని గురించే. మిహైలోవిచ్ ఎక్కడా మచ్చుకయినా కనబడడంలేదు.

స్వాతంత్ర్య పోరాట ప్రారంభం

కాని, కొద్దివారాలక్రితంవరకూ యుగోస్లావియా గురించి వచ్చే వార్తల్లో మిహైలోవిచ్ 'వీరగాధలే' ఉండేవి. అక్కడి స్వాతంత్ర్య పోరాటాన్నంతా అతడే నడుపుతున్నాడా ఉన్నట్లుండేది.

ఇంతలో ఇంతమార్పేమిటి ః ఏమిటి దీనికథ ః కొంత తెలుసుకుందాం.

1941 వ సంవత్సరం వసంతబుతువు ప్రారంభంలో నాజీమూకలు యుగోస్లావియాను ఆక్రమించుకున్నాయి. రాజుగారు, ఆ స్థానబృందం, ప్రభుత్వవర్గం దేశాన్ని విడిచి పారిపోయారు. ఇంకేముంది. యుగోస్లావియా అయిపోయిందనుకొన్నారు. కాని, యుగోస్లావియాలో ప్రజలున్నారు. వారి హృదయాల్లో ఆరని స్వాతంత్ర్య జ్వాలలు రగులుతూనే ఉన్నాయి.

ఏనాడయితే తమ ప్రభుత్వం తమ నాయకత్వం వహించడానికి బదులు, పలాయన మంత్రం పఠించిందో, ఆనాడే వేలకొలది ప్రజలు అడవుల్లోకి, కొండల్లోకిపోయి గెరిల్లా దళాలుగా ఏర్పడ్డారు. స్పెయిన్ స్వాతంత్ర్య పోరాటంలో ఆరితేరిన టిటో, మిలాన్ బ్లాగోయెవిచ్, మొదలయిన స్వాతంత్ర్య యోధులు వీరికి నాయకత్వం వహించారు.

వీరి నాయకత్వాన యుగోస్లావ్ ప్రజా స్వాతంత్ర్య పోరాటం నెమ్మది నెమ్మదిగా వృద్ధిచెందింది. మొదట్లో అన్నీ అడ్డంకులే. శత్రువు విశేషసాధన, బలసంపన్నుడు.

తమకో ఏవో కొద్దిటుపాకులుతప్ప మరేమీ లేవు. ఆహారపదార్థాల స్టాకులేదు. ఇవన్నీ గుండెల్నికుంగదీసే అడ్డంకులే అయినా, గెరిల్లాయోధులు చలించలేదు. శత్రువులపై దెబ్బలుతీయడం ప్రారంభించారు. చేతికి దొరికిన నాజీమూకల్ని హతమార్చి, వారి ఆయుధాలను, స్టాకులను గుంజుకోవడం ప్రారంభించారు. అలా కొద్దికొద్దిగా ఆయుధ బలం చేకూర్చుకున్నారు. ఆహారపదార్థాల స్టాకును ప్రోగుచేసుకున్నారు. వీరి చర్యలు ప్రజల ఉత్సాహాన్ని ప్రజ్వలింపజేశాయి. వారి సానుభూతి, సహకారాలను సంపాదించాయి. పండినపంటను జర్మన్లు కోసుకుపోకుండా కోత యంత్రాలను చేతులారా ధ్వంసంచేసేవారు ఈ ప్రజలు. తరువాత చేనుకోసిచెక్కలతోకొట్టి, ధాన్యం గెరిల్లాదళాల కిచ్చేవారు. మూలమూలలనుంచి వందలాది స్వాతంత్ర్య ప్రియులు - సెర్బులు, స్లోవీన్లు, క్రోట్లు.... స్త్రీలు, పురుషులు, ఆస్తికులు, నాస్తికులు, అన్ని రాజకీయపార్టీలవారు – వచ్చి గెరిల్లా దళాల్లో చేరడం ప్రారంభించారు.

ఈ విధంగా యుగోస్లావ్ స్వాతంత్ర్య సేన, కాలూ, చేయీ కూర్చుకొని, పెరిగి, శత్రుమూకలపై నిరవిరామంలేకుండా విజృంభించడం ప్రారంభించింది. 1942 ఆఖరుకి వందలకొలది పట్టణాలకు, వేలకొలది గ్రామాలకు నాజీల చెర తప్పింది.

మిహైలోవిచ్ ముఠా

జనరల్‌మిహైలోవిచ్, అతని అనుచరులు, మొదట్లో నాజీల నెదిరించినిలిచారు. స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములుగా ఉండేవారు. కాని, వీరిది ప్రజాఉద్యమంకాదు. సెర్బుజాతి ధనికవర్గము, భూస్వాములు, వీరికి అండ. యుగోస్లావియాలోని ఇతర జాతులన్నిటిమీద సెర్బుజాతి ఆధిపత్యం వహించాలనే ధోరణి వీరిది.

నీది" అని ప్రశ్నించరు. 'దేశస్వాతంత్ర్యం కోసం సర్వస్వం త్యాగంచేయడానికి సిద్ధమేనా' యిదీ వారడిగేప్రశ్న.

దేశంలోని అన్నిజాతుల హక్కులను, సరిసమాన హోదాను, గుర్తించడంద్వారానే, ప్రజలందరిని స్వాతంత్ర్యపోరాటానికి ఉత్సాహపరచగలమని గెరిల్లానాయకులు తమ మాని ఫెస్టోలో ప్రకటించారు.

ఈ పంథా, సెర్బుజాతి దురహంకారులైన మిహైలోవిచ్‌ముఠాకు నచ్చలేదు. ఆపంథా ననుసరిస్తూ గెరిల్లాసేనలు బలపడి, దినదినాభివృద్ధిపొందడం (కొద్దికాలంలోనే 3 లక్షల మంది చేరారు.), వారి నాయకత్వాన ప్రజలు సంఘటితం కావడం, చూచి బేజారెత్తిపోయారు. గెరిల్లా పక్షంలోంచి మెల్లమెల్లగా పారిపోవడం ప్రారంభించారు.

శత్రువుతో వియ్యం

యుగోస్లావియాను ఒక నరకకూపంగా చేసేస్తున్న నాజీ పిశాచమూకలు, వారి గులాములు, ఈ దిగజారుడు కనిపెట్టాయి. సెర్బియాలో నాజీ గులాముగ కీలుబొమ్మ ప్రభుత్వం స్థాపించిన నెదిక్, సెర్బుజాతి దురహంకారాన్ని అవకాశంగాతీసుకొని, జనరల్ మిహైలోవిచ్‌తో ఒడంబడిక కుదుర్చుకున్నాడు. ఈ విషయాన్నిగురించి ఆ కీలుబొమ్మ ప్రభుత్వంలోని వాడే ఒకడు యిలా అన్నాడు.

"గతసంవత్సరం (1941) సెప్టెంబరులో మిహైలోవిచ్‌తో రాయబారాలు జరిపాం. ఇద్దరం కలిసి గెరిల్లాల నెదిరించాలని ఒడంబడిక కుదుర్చుకున్నాం.

"కాని, కొన్నాళ్ళతరువాత మిహైలోవిచ్ మాతోకలవకుండా గెరిల్లాలతోనే ఒడంబడిక కుదుర్చుకున్నాడు. గెరిల్లాలతో పోలుస్తే, మిహైలోవిచ్ బలం చాల స్వల్పం. వీరిద్దరి మధ్య ఒడంబడిక ఎంతోకాలం నిలవలేదు. ఇద్దరికీ కొట్లాటలు తిరిగి ప్రారంభమయాయి. అప్పటినుంచీ మిహైలోవిచ్ పూర్తిగా మాతోనే కలిసి పనిచేస్తున్నాడు–" ('జోరా' అనే బల్గేరియా పత్రిక.)

గెరిల్లాలకు, మిహైలోవిచ్‌కి ఒడంబడిక సంగతేమిటి ?

1941 అక్టోబరు 21 వ తేదీని 'యుగోస్లావియా ప్రజా స్వాతంత్ర్య గెరిల్లా సేన' నాయకవర్గం తరపున జనరల్ టిటో, జనరల్ మిహైలోవిచ్‌కి ఒక జాబు వ్రాశాడు. తమలోతమకు కలహాలువద్దనీ; ఏకముఖంగా దేశస్వాతంత్ర్యంకోసం నాజీమూకల్ని ఎదిరిద్దామనీ టిటో సూచించాడు. యుద్ధవ్యూహాన్ని నడపడానికి, సైనికదళాలకు ఆహార, యుద్ధ సామగ్రినిసరఫరాచేయడానికి సంయుక్తసంస్థలను ఏర్పాటు చేద్దామన్నాడు. ఈస్వాతంత్ర్య పోరాటంలో ప్రజల సహకారం సంపాదించడానికి, ప్రజల శాంతి సుఖాలను కాపాడ్డానికి

కాని యుగోస్లావియా స్వాతంత్ర్య సేన (గెరిల్లాపక్షం) లోనో; అన్ని జాతులవారు ప్రజాస్వామ్య సూత్రాలపైని సంఘటితమై, స్వాతంత్ర్య సమరం సాగిస్తున్నారు. ఒక జాతియొక్క ఏకచ్ఛత్రాధిపత్యం కాదు వారి ఆశయం. మా తృదేశాన్ని శత్రుచెరనుండి విడిపించడమే వారి లక్ష్యం. తమదళంలోకి చేరవచ్చేవారిని నువ్వే జాతివాడివి - ఏ పార్టీ

ప్రజా ప్రతినిధులతోకూడిన సంస్థలనుఏర్పాటు చేయాలన్నాడు. స్వాతంత్ర్య పోరాటానికి అడ్డుతగులుతున్న పంచమాంగదళాన్ని రూపుమాపడానికి అందరం ఒకటవాలన్నాడు.

మిహైలోవిచ్ పక్షంకన్నా తనకు ఎన్నోరెట్లు ఎక్కువైన బలం ఉన్నప్పటికీ, ఐక్యతకోసం, సోదరప్రజల క్షేమంకోసం, టిటో ఈసూచనలతో రాయబారాలుజరిపాడు. మిహైలోవిచ్ ప్రజాసంస్థలకు సంబంధించిన సూచనలన్నింటినీ నిరాకరించాడు. అయినా, మిగిలినవాటిపై టిటో అతనితో ఒడంబడిక కుదుర్చుకొన్నాడు. దీని ప్రకారం కొంత ప్రదేశం, ఆయుధసామగ్రిలో కొంత మిహైలోకి ఇచ్చాడు.

ఇది జరిగిన కొద్దిరోజుల్లోనే ద్రోహి మిహైలోవిచ్‌ముఠా గెరిల్లాలపై తిరిగి దెబ్బతీయడం ప్రారంభించారు. గెరిల్లా నాయకులను చిత్రవధ చేశారు. గెరిల్లా వీరవనితలను చెరిచి చంపారు. గెరిల్లాలకు ఆశ్రయమిచ్చినందుకు, ఈ ద్రోహులు శత్రువులతోకలిసి, 300 మంది ప్రజలను స్త్రీ, పురుష, శిశు విచక్షణ లేకుండా హత్యచేశారు.

వీడిద్రోహాన్ని బట్టబయలుచేస్తూ, గెరిల్లా నాయకవర్గం వీడినికూడా శత్రువుగానే ఎంచడం ప్రారంభించింది.

యుగోస్లావియా ప్రభుత్వవర్గం

ఇలా దేశభక్తులపై దండయాత్ర ప్రారంభిస్తూనే ఈ నీచుడు, లండనులోని యుగోస్లావియా ప్రభుత్వవర్గానికి లేనిపోని కథలల్లి పంపుతూండేవాడు, తాను జర్మన్ల నెదిరించి మహావిజయాలు సాధించేస్తున్నట్లు, కమ్యూనిస్టు తుంటరిమూకలు తనపైపడి దోచుకోడానికిప్రయత్నిస్తున్నట్లు, తాను వారికి బుద్ధి చెబుతున్నట్లు కథలల్లేవాడు. కాని,ఆసమయంలోను, అంతకుముందు, మొదటినుంచీకూడా, గెరిల్లాదళాలు తమ 'స్వతంత్ర యుగోస్లావ్ రేడియో' ద్వారా స్వాతంత్ర్య పోరాట వార్తలు ఎప్పటికప్పుడు ప్రకటిస్తూనే వచ్చాయి. ఎప్పుడు మిహైలోవిచ్ ద్రోహం నిర్ధారణ అయిందో అప్పటినుంచీ వాడి ఘాతుక చర్యలకుకూడా ప్రకటించసాగారు. అంతేకాదు. లండనులోని ప్రభుత్వానికి అన్ని వివరాలు తెలుపుతూ, మిహైలోవిచ్ ద్రోహాన్ని అరికట్టవలసిందని కోరారు.

ఆ ప్రభుత్వవర్గానికి అన్నీ తెలిశాయి. అయినా, మిహైలోవిచ్‌కి మద్దతుయివ్వడం మానలేదు. వాడికిందనున్న ఉద్యోగులకు బిరుదులిచ్చారు. గెరిల్లా దళనాయకులను ఆగౌరవపరిచారు. వారు నీతి, జాతిలేని దోపిడీముఠా అని ఆడిపోశారు. సామ్రాజ్యవాద పత్రికలన్నీ వీరికి వంతపాడాయి. ప్రజాశ్రేయస్సునుకోరే కొన్ని పత్రికలు గెరిల్లాదళ నాయకుల ప్రకటనలు ప్రచురించిన తరువాత, మిహైలోవిచ్ ద్రోహి అని చెప్పడానికి నిదర్శనాలున్నాయని మాస్కో ప్రకటించిన తరువాత, కూడా ఈకథ యిలా సాగింది. ఎందువల్ల ?

యుగోస్లావియా ప్రభుత్వవర్గంలో అధిక సంఖ్యాకులు మిహైలోవిచ్‌లాగానే, సెర్బుజాతి ఆధిపత్యాన్ని కోరేవారు. సెర్బుజాతి దురహంకారులు. అదివరకు ఇతర జాతుల్ని పీడించి పిప్పిచేసిన నిరంకుశులు. ఈనాడు ప్రజాస్వామ్య సూత్రాలపై క్రమక్రమంగా బలపడుతూన్న గెరిల్లా దళాలదే పైచేయి అయినట్లయితే తమ నిరంకుశత్వానికి, జాతి దురహంకారానికి తావుండదని వీరి భయం. అందువల్లనే "కమ్యూనిస్టులు, దోపిడీముఠాలు" అని గెరిల్లాలపట్ల ప్రజలకు అవిశ్వాసం కలిగించి, మిహైలోవిచ్‌ని పెద్ద దేశభక్తునిగ అంబారీ ఎక్కించడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రజలనుంచి దేశభక్తులను వేరుచేయడానికి నాజీ నరహంతకులు ఏ పన్నాగాలయితే పన్నుతారో అవే వీరి ఎత్తుగడలుకూడాను. వీళ్ళ చేతుల్లో ఉన్నాడు పీటర్‌రాజు.

ప్రజాప్రభుత్వ స్థాపన

ఈవైఖరితో ఉన్న ప్రభుత్వంపై గెరిల్లా దళాలకు, వారిచే విముక్తిపొందిన ప్రజాసామాన్యానికి, నమ్మకం పోయింది. తమ స్థితి గతులను తామే నిర్ణయించు(తరువాయి 7 వ పేజీ)

ప్రజాశక్తి 22-12-43

మద్రాస్ ప్రభుత్వానికి తగినమందు

మద్రాసు అడ్వయిజర్ల ప్రభుత్వ చర్యలు నానాటికి శృతిమించి రాగానపడుతున్నాయి. కాంగ్రెసుమంత్రివర్గంచేసిన ప్రజానుకూలమైన మద్యపాన నిషేధ శాసనాన్ని రద్దుపరిచింది. నిషేధించిన జిల్లాలలో ప్రభుత్వం మరల కల్లు, సారా, దుకాణాలను తెరపించడాన్ని, రాష్ట్రవాసులందరూ నిరసించుతున్నారు. అన్నిపార్టీలకు చెందినవారు—ముస్లింలీగు, జస్టిస్, కాంగ్రెసు పార్టీల ప్రముఖులు, ఏ పార్టీకి చెందని మితవాదులు, వివిధప్రజాసంస్థలు, రైతుసంఘాలు, కూలీసంఘాలు, అన్నీ ప్రభుత్వ ఉత్తరువును ఖండించాయి.

కాని, యీ ప్రజా అసమ్మతిని గుర్తించి ప్రభుత్వం తన దృక్పథాన్ని మార్చుకోలేదు. ప్రజల అసమ్మతిని, నిరంకుశాధికారులకు సహజమైన పద్ధతిలోనే ఎదిరించ తలచింది. కాంగ్రెసుకు అనుకూలమైన ఊరేగింపులు, సభలు జరపరాదని డిఫెన్సు చట్టంక్రింద ఉత్తరువులు జారీచేసింది. మద్యపాన నిషేధశాసనాన్ని రద్దుచేసినందుకు జరుగుతున్న ఆందోళనను ఆపుచేయుటకే యీఉత్తరువు ఉద్దేశించబడినట్లు కన్పించుతూంది. ఉత్తర ఆర్కాటుజిల్లా మద్యపాన నిషేధ మహాసభను జరుప వీలులేదని జిల్లామేజిస్ట్రేటు ఉత్తరువే యిందుకు ఉదాహరణ. ప్రజా ఆందోళనను అడ్వయిజర్ల ప్రభుత్వం అణచివేయ చూస్తూందనడానికి యిది నిదర్శనం.

మద్రాసు ప్రభుత్వం అవలంబించిన యీ నిరంకుశ పద్ధతి దేశభక్తులలో, ముఖ్యంగా కాంగ్రెసువాదులలో, సహజంగా కోపం రెచ్చగొడుతుంది. సామాన్య పౌరసత్వ హక్కులకుకూడ భంగంకలిగించే ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి ఏదో ఒకటి చేయాలనే వాదనకూడ కొందరు యీఅదనుచూచుకొని తేవచ్చును. ఈమధ్య మద్రాసు రాజకీయమహాసభ పేరుతో, 56 గురు కాంగ్రెసువాదులు నిషేధపు టుత్తరువును ఉల్లంఘించి, అరెస్టయారు. ఇది ఏమి తెలియజేస్తుంది? ప్రభుత్వం కోరి రెచ్చగొడుతూంది; దీనికిరెచ్చి, వ్యతిరేకంగా దేశభక్తులు సత్యాగ్రహం జరుపుదామని ప్రయత్నించుతున్నారు. ఇలా సత్యాగ్రహం చేయడమంటే ప్రభుత్వకోర్కెను నెరవేర్చడమన్నమాట. యుద్ధసమయంలో శాసనోల్లంఘనం ప్రారంభించారని నెపంవేసి ఉద్యమాన్ని మరింత నిరంకుశంగా అణచివేస్తుంది.

ఐతే అడ్వయిజర్ల ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ఎదిరించడానికి మార్గంఏమిటి? ప్రభుత్వ ఉత్తరువులను అన్నిపార్టీల ప్రముఖులు నిరసించారని పైన తెలిపాము. ఈవిధంగా ద్యోతకమైన ఐకమత్యాన్ని యింకా ముందుకు తీసుకుపోవాలి. మద్రాసు రాష్ట్రంలో వున్న కాంగ్రెసు, ముస్లింలీగ్, జస్టిస్, వగైరా అన్నిపార్టీలు కలసి పనిచేయడానికి నిశ్చయించుకుంటే అడ్వయిజర్ల ప్రభుత్వాన్ని దింపడం సులభమైనపనే. ఒక మద్యపాన నిషేధాన్ని తొలగించడమే గాదు. అడ్వయిజర్ల ప్రభుత్వంక్రింద ప్రజలు యింకా అనేకబాధలు పడుతున్నారు. అన్నిపార్టీలు కలసి దేశరక్షణ, ఆహార సమస్యాపరిష్కారం, హిందూముస్లిం ఐక్యత, వగైరా కార్యక్రమంమీద పనిచేయబూనుకొంటే, సంయుక్త మంత్రివర్గాన్ని నిర్మించవచ్చు. అడ్వయిజర్ల ప్రభుత్వానికి స్వస్తిచెప్పవచ్చు. ప్రజాయిబ్బందులను తొలగించవచ్చు.

కాంగ్రెసువాదులు యిది మితవాద కార్యక్రమమని, సంస్కరణవాదమని, భ్రమపడవచ్చు. కాని, నేటిపరిస్థితులలో యిదే విప్లవకార్యక్రమం. ఏమంటే, అటునుంచి బ్రిటిషుప్రజలు భారతదేశ ప్రతిష్టంభనను తొలగించాలని ఎలుగెత్తి చాటుతున్నారు. ఆందోళన చేస్తున్నారు. రేపో మాపో అమెరీని పదభ్రష్టుణి చేయవచ్చుకూడ. ఇటునుంచి భారతప్రజలం మనవిధిని నెరవేర్చాలి. వివిధపార్టీలు ఐక్యమైతే, రాష్ట్రాలలో సర్వపక్ష మంత్రివర్గాలను ఏర్పరచడం చేతిలోనిపని. అడ్వయిజర్ల పెత్తనంక్రింద నలుగుతున్న ప్రజలు ప్రజా మంత్రివర్గాలను ఆహ్వానించుతారు. బలపరుస్తారు. ప్రజలయొక్క, సంయుక్త మంత్రివర్గాలయొక్క, సమిష్టిబలంతో జాతీయ నాయకులను విడుదల చేయించుకోగల్గుతాము.

19 వ తేదీ పత్రికలలో చైనానాయకుడు జంగ్-కై-షేక్ గాంధీజీకి 'ఐకమత్యం నిర్మించి—ప్రతిష్టంభన తొలగించడానికి పూనుకోవలసిందని' జాబువ్రాశాడని ప్రకటించబడింది. ఆవార్త భారతసమస్యా పరిష్కారానికి ప్రపంచప్రజలు ఎలా ఎదురు చూస్తున్నారో తెలియజేస్తుంది. వివిధపార్టీలన్నీ కలిసి రాష్ట్రాలలో దేశరక్షణ, కరువునివారణకొరకు అఖిలపక్షమంత్రివర్గాలను ఏర్పరచాలి. అపుడు మన ప్రజాబలం, ప్రపంచప్రజల ఒత్తిడి, ఏకమై, భారత జాతీయప్రభుత్వాన్ని సాధించడం సులభమవుతుంది. క్రిస్టమస్ వారంలో మద్రాసులో బయటవున్న కాంగ్రెసునాయకులు, శాసనసభ్యులు సమావేశమవుతారని పత్రికలలో ప్రకటించబడింది. ఆ సమావేశం అడ్వయిజర్ల ప్రభుత్వాన్ని తొలగించడానికి, అఖిలపక్ష ప్రజామంత్రివర్గం స్థాపించడానికి, కృషిచేయాలని సూచించుతున్నాము.

కామ్రేడ్ దాట్లపై తిరిగినిర్బంధ ప్రయోగం

పశ్చిమగోదావరిజిల్లా కమ్యూనిస్టుపార్టీ కమిటీలో సభ్యుడైన కామ్రేడ్ దాట్లపైకేసు 4-12-43 వ తేదీని కొట్టివేయబడింది. కాని, వెంటనే పోలీసులు తిరిగి ఎరస్టుచేశారు. మద్రాసు ప్రభుత్వపు టుత్తరువు ప్రకారం, అరెస్టయిన రోజునుండి 6 వారాలవరకు డీమనరం సబ్‌జైలులో డిటెయిన్ చేస్తున్నామని సబ్‌మేజిస్ట్రేటు 15 వ తేదీని తెలియజేశారు.

★ మన రాజకీయాలు

పంట సిద్ధంగానే ఉంది; కాని, కోయడానికి జనంచాలరు

ఇదీ నేటి బెంగాల్ పరిస్థితి

"రాష్ట్రం అంతటా తీవ్రమైన మలేరియా వ్యాపించింది. ఆహారం లేకపోవడంవల్ల, నీరసించిపోయిప్రజలుదానికితట్టుకోలేకుండా ఉన్నారు. ఈజాడ్యంతోసగం మంది జనాభా మంచం పట్టింది. రాబోయే రెండు నెలల్లో కోటిమంది ప్రజలు మలేరియాకు ఆహుతి కాబోతున్నారు. ప్రతిరోజూ చనిపోయేవారి సంఖ్య కరువువల్ల మరణించినవారి సంఖ్యకంటె కూడా ఎక్కువ. చిట్టగాంగ్, బర్ద్వాన్, మిద్నపూర్, హుగ్లీ, వంటి జిల్లాలలో తాలూకాలకు తాలూకాలునాశనమయేటట్లున్నాయి"

అని బెంగాల్ కమ్యూనిస్టుపార్టీ కమిటీ కార్యదర్శి, కామ్రేడ్ భవానిసేన్ వ్రాస్తున్నాడు. ఈ వ్యాధిని నిర్మూలించడానికి ఎంతో క్వినైన్ అవసరం. కాని, నిలవ వ్యాపారస్తులు దీన్ని కూడా దాచేసి, రహస్యంగా ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు.

దీనిఅర్థం ఏమిటి? మలేరియాకు, కలరా, డిసెంటరీ, తోడై వేలకొద్ది ప్రాణాలను బలితీసుకొంటున్నాయి.

కోతకు సిద్ధంగాఉన్న ధాన్యం పొలాలలోనే ముక్కిపోయి, పాడైపోతుందన్న మాట! చిట్టగాంగ్, మిద్నపూర్ జిల్లాలలో సగానికి సగం పంట యిలా నష్టమౌతుందని అంచనా వేస్తున్నారు. వ్యవసాయంలో పాల్గొనవలసిన పాటకజనంలో మూడింట రెండు వంతులు ఏవిధమైన శ్రమచేయలేని స్థితిలోఉన్నారట.

ఎక్కువపంట రైతుల్దికాదు!

ఇంతేకాదు. కరువురోజుల్లో అనేకమంది బీదరైతులు, ధాన్యం ధర యిప్పటికంటె 3 రెట్లు, 4 రెట్లు ఎక్కువగా ఉన్నప్పుడు జమీందార్లవద్ద, భూస్వాములవద్ద, అప్పుగా తెచ్చుకున్నారు. దాన్ని రేపు తిరిగి యిచ్చివేయాలి, అనగా మణుగుకు 3, 4 మణుగుల చొప్పున యివ్వాలన్నమాట. ఈ విధంగా పంటలో నాలుగో వంతు మాత్రమే, అనగా 7 కోట్ల మణుగులు, రైతాంగంవద్ద ఉంటుందన్నమాట. మిగతా ముప్పాతికవంతు పంట నూటికి 10 మందిగా ఉన్న జమీందార్ల స్వాధీనంలో ఉంటుంది. బీదరైతులు సాధారణంగా పన్నులకు, అప్పులకు, ఇంటి ఖర్చులకు, వ్యవసాయ పెట్టుబడికి, తమవద్దనున్న స్టాకును కోతలైన వెంటనే అమ్ముకోవలసి వస్తుంది. అనగా, పై 7 కోట్ల మణుగుల ధాన్యం తిండి దొంగల గిడ్డంగులకు చేరుతుందన్నమాట. ఇక, జమీందార్లు-భూస్వాములు తమ స్వాధీనంలో వున్న ముప్పాతికవంతును మార్కెట్లోకి తీసుకురారు; తమ వద్దనే ఉంచుకుంటారు.

బెంగాల్ ప్రభుత్వం అవలంబిస్తూన్న పాలసీవల్ల నిలవవ్యాపారం యీ విధంగా ఎక్కువౌతుందేగాని, తగ్గదు.

కలకత్తాపై బాంబులు

ఇట్టి పరిస్థితులలో బెంగాల్‌పై అకస్మాత్తుగా విమానదాడులు జరిపి, కార్మికులలో భీతావహం కలిగిస్తే, ఉత్పత్తివిధానం-ఆర్థిక జీవనం తలక్రిందై, తమ సేనలు సులభంగా దేశాన్ని ఆక్రమించుకోవచ్చునని జపాన్ఆశ. ఈ నెల 5 వ తేదీని, పట్టపగటివేళ కలకత్తాపై బాంబులవర్షం కురిసింది. కార్మికులు నివసించే పేటలే యెక్కువ నష్టానికి గురిఅయాయి. 16 వ తేదీని మళ్లీ పగటివేళ 45 నిమిషాలు ఎ. ఆర్. పి. హెచ్చరిక యిచ్చారు. ఈ విమానదాడులవల్ల జపాను ఆశించినట్లు కార్మికులెవరూ భీభత్సానికి లోనుగాలేదు. ఎ. ఆర్. పి. రక్షణలెంత అసంతృప్తికరంగా ఉన్నప్పటికీ, కలకత్తా కార్మికులు దేశరక్షణకు, ప్రజల నిత్యజీవితానికి, అవసరమైన ఉత్పత్తిని కొనసాగిస్తూనే వచ్చారు. రాత్రిపూట అడవులలోను, పొదుగూళ్ళలోను, తల దాచుకొని పగలు ఫ్యాక్టరీలలో హాజరౌతూఉండేవారు. ఈవిధంగా, వారు 15 లక్షల జనాభాను కాపాడగలిగారు. పవర్‌హౌసులలో పనిచేసే కార్మికులు పారిపోయి ఉన్నట్లయితే, కలకత్తా పౌరులకు ఎలెక్ట్రిసిటీ సప్లయి సాధ్యమయేదా? మ్యునిసిపల్ పనివారంతా బేజారెత్తి మాయమైతే, ప్రజల ఆరోగ్యం ఏమికావలసింది? ట్రాములు, బస్సులు నడవకపోయి ఉన్నట్లయితే, ప్రజలు మైళ్లకొద్దీదూరం నడవవలసిన అవస్థ పట్టేదేకదా! రైల్వేవర్క్‌షాపులలో పనిచేసేవారు ప్రాణాల కొరకు పరయన్నమై యుంటే, రైల్వేఇంజన్లు మూలపడవలసిందే కదా!

దండయాత్ర ప్రమాదంలేదా?

ఈమధ్య భారత సర్వసేనాని జనరల్ ఆకెన్‌లెక్ ఒక రేడియోప్రసంగంలో, జపాన్ అనేక దెబ్బలు తింటూన్నప్పటికీ, పిచ్చెక్కిన జూదగానివలె ఎప్పుడైనా మన దేశంమీదకి దూకవచ్చునని అంగీకరించాడు. పెద్దపెట్టున సైన్యాలతో దండయాత్ర చేయడం సాధ్యంకాదుగాని, విమానదాడులు సాధ్యమేనన్నాడు. కోస్తాప్రాంతాలలో కొన్నిచోట్ల సైనికుల్ని దింపవచ్చునన్నాడు. పట్టపగలుకూడా కలకత్తా నగరంమీద విమానదాడులు జరగడం సాధ్యమేనని తూర్పుఆసియా సర్వసేనాని మౌంట్‌బాటన్‌కూడా అంగీకరిస్తున్నాడు. జపాను దురాక్రమణదారుకు యుద్ధం చేసే శక్తి ఉన్నంతకాలం శాంతి సాధ్యం కాదని అతడు హెచ్చరించాడు.

1941 వ సంవత్సరంతో పోలిస్తే, యిప్పుడు మన సరిహద్దుల రక్షణ, మిలిటరీ రీత్యా, ఎన్నోరెట్లు కట్టుదిట్టంగా ఉన్నమాట వాస్తవమే. కాని, ఆధునిక యుద్ధాలలో యిదొక్కటే ప్రధానంకాదు. ప్రజలకూ-సైన్యానికీ మధ్య ఎడతెగని సహకారం ఉంటేనే, మిలిటరీ బలం ఉపయోగిస్తుంది. ఆకెన్‌లెక్‌గాని, మౌంట్‌బాటెన్‌గాని, ఈ యథార్థాన్ని గుర్తించడంలేదు.

ప్రభుత్వం జాతీయనాయకుల్ని జైళ్ళలో నిర్బంధించి, ప్రతిష్టంభనను కొనసాగించుతూండడం వల్ల, ప్రజలెవరూ యుద్ధాన్ని ఉత్సాహంతో బలపరచడంలేదు; దేశరక్షణపట్ల తటస్థంగా ఉన్నారు; సైన్యం అంటే అసహ్యించుకొంటున్నారు. గోరుచుట్టుపై రోకటిపోటన్నట్లు, జపాన్‌ప్రమాదం ఎక్కువగా ఉన్న బెంగాల్‌లోనే భయంకరమైన కరువు, అంటువ్యాధులు, మరణాలు, ఎక్కువగా వ్యాపించాయి. ఈ పరిస్థితులన్నీ జపానుకు కొత్త ఆశలు కలిగిస్తున్నాయి. ఈ యుద్ధం ప్రభుత్వానికీ-జపానుకూ మాత్రమే సంబంధించిన వ్యవహారమని ప్రజలు భావిస్తూన్నప్పుడు విమాన దాడులవల్ల, జపాన్ సైనికులు కొన్ని ప్రాంతాలలోదిగి ముందుకు చొచ్చుకుపోవడంవల్ల, దేశానికెంతైనా ఉపద్రవం సంభవిస్తుంది. సైనికులకు ఆహారం, ఆయుధాలు సప్లయిచేయవలసిన ప్రజలలో భీతావహం వ్యాపిస్తుంది. దేశరక్షణకై వేయబడిన ప్లానులన్నీ (తరువాయి 7 వ పేజీలో)

★ చల్లపల్లి కో-ఆపరేటివ్ స్టోర్సు విషయంలో ప్రజలు జమీందారుముఠాకు నేర్పిన గుణపాఠం ★

చల్లపల్లి స్టోర్సు చరిత్ర చెప్పబోయేముందు ప్రజలన్నా, ప్రజాసంస్థలన్నా చల్లపల్లి జమీందారు, వారి అనుచరవర్గం, ఎట్టి వైఖరి అవలంబించేది మంగళాపురం పోరాటం ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చుకుంటే స్పష్టమవుతుంది. ముఠాసుల న్యాయమైన హక్కును తొలగించడానికి జమీందారు ప్రయత్నించాడు. వారి నెన్నో బాధలకు గురిచేశాడు. అయినా వారు జంకలేదు. చివరవరకు తమ హక్కుకై పోరాడారు. వారికి అండగా రైతుసంఘం, కమ్యూనిస్టుపార్టీ, నిలబడి పనిచేసినవి. రైతు, కూలీ సంఘ వర్కర్లు, కమ్యూనిస్టునాయకులు, ముఠాసులు, యీ సందర్భంలో అనేక జైలు నిర్బంధాలకు గురిఅయ్యారు. జమీందారు అన్యాయాన్ని ఎదుర్కొని ప్రజలు నిలబడుట కిదే ప్రథమ పర్యాయం. దీనితో రైతులలోను, కూలీలలోను ఒక విధమైన చైతన్యం కల్గింది. అదివరకు ఎన్ని అన్యాయాలు చేస్తున్నా, ఎన్ని అక్రమాలు జరుగుతున్నా, భయపడి సహించి వూరుకొనేవారు. కాని, యిప్పుడు ఎస్టేటులోని ప్రజలు సహించరు. వారిలో సంఘ చైతన్య మేర్పడింది. నజరానాలు రద్దుచేసే విషయంలోను, దైనందిన సమస్యలు తీసుకొని పనిచేయుటలోను పాటుబడిన తమ రైతుసంఘములోచేరి రోజురోజూ దానిని బలపరచుకొంటున్నారు. మరోవైపున జమీందారూ, స్వార్థపరులయిన వారిఅనుచరవర్గమూ, ఏవిధముగానైనా ప్రజల్లో వచ్చిన యీ చైతన్యాన్ని అణచివేసి, వెనుకటి స్థితికి తీసుకుపోవాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. వారి స్వార్థానికి అడ్డుతగిలే ఏ ప్రయత్నాన్నిగాని, ఏప్రజా సంస్థనుగాని, నాశనంచేయుటకు ఎట్టినీచపద్ధతులవలంబించుటకైనను వెనుతీయరు. దానికి చల్లపల్లి కో-ఆపరేటివ్ స్టోర్సు ఉదంతమే నిదర్శనము.

చల్లపల్లి కో-ఆపరేటివ్ స్టోర్సు ఏ ఆశయంతో ఏర్పడింది? ఎలాపనిచేస్తోంది?

యుద్ధంవల్ల ప్రతి వస్తువుకు విపరీతంగా ధరలు పెరిగిపోవడం, కంట్రోలు వస్తువులు కూడ దొంగమార్కెట్లలోకిపోయి ప్రజల కందుబాటులో లేకుండపోవుట, అందరూ ఎరిగిన విషయమే. ప్రజలకు కల్గిన యీ యిబ్బందిని గుర్తించి రైతుసంఘవర్కర్లు, కమ్యూనిస్టులు, అన్ని వస్తువులను అందుబాటులోకి తీసుకువచ్చుటకు కో-ఆపరేటివ్‌సొసైటీని స్థాపించుటకు పూనుకొన్నారు. 10 నెలల నాడు పై ఆశయాలతో స్టోర్సు స్థాపించబడింది. వారువీరనక అందరినీ షేరుదార్లుగా చేర్పించారు. 22 గ్రామాలలో 700 వరకు షేరుదార్లున్నారు. 10 వేల పెట్టుబడితో స్టోర్సు ప్రారంభమైనది. స్టోర్సు డైరెక్టర్లుగా 5గురు ప్రజాసేవకులు, మరొక 4గురు జమీందారీ అనుచరవర్గము ఎన్నుకోబడ్డారు. ఆనాటినుండి ఏ ఆశయాలతో స్టోర్సును ప్రజలందరికీ అందుబాటులో వుండుటకై స్థాపించారో, ఆ ఆశయాలతోనే ప్రజాసేవకులైన రైతు, కమ్యూనిస్టు, వర్కర్లు స్టోర్సును నడుపుతున్నారు.

స్టోర్సుద్వారా ప్రజలుపొందిన ఫలితాలేమిటి?

అగ్గిపెట్టెలు, పంచదార, కిర్సనాయిలు, మొదలయిన కంట్రోలు వస్తువులన్నీ కంట్రోలుధరలకు ప్రజల కందుబాటుచేశారు. స్టోర్సు ఏర్పడకముందు ఈ వస్తువులనేఎంతో ఎక్కువ ధరకు వర్తకులు అమ్ముతుండేవారు. తక్కిన వస్తువులుకూడ సరియైన సరుకు సక్రమమైన ధరలకు అందజేశారు. మద్రాసు చేతిసాలు పనిశ్రమ సంఘమువారి చపుతగుడ్డ ప్రజలందరికీ అందుబాటులోకితెచ్చారు. దీనివలన విపరీతలాభాలు గుంజాలనుకొన్న గుత్తలవర్తకులకు దెబ్బతలిగింది. ప్రజలకెంతో సహాయపడింది. ప్రతిరోజూ 125 మొదలు 200 రూపాయలవరకు అమ్మకం పెంపొందింది. దీనికి శాఖలు మోపిదేవిలోను, నడకుదురులోను స్థాపించబడినవి. కిరసనాయిల్ విషయంలో స్టోర్సుద్వారానే సప్లయిజరగాలని 16గ్రామాలనుండి మహజర్లు పంపబడ్డాయి. దీనినిబట్టి స్టోర్సు అంటే తమకోసమేర్పడి పనిచేసేదని ప్రజలు గుర్తించినట్లు స్పష్టమౌతోంది. అటు డిపార్టుమెంటల్‌గాచూచినా డిప్యూటీ రిజిస్ట్రారు స్టోర్సును గురించి చేసిన రిమార్కునుబట్టి తెలుసుకోవచ్చు ఆ స్టోర్సు ఎంత ఆదర్శంగా పనిచేసిందీ. "చల్లపల్లి స్టోర్సు తనఏరియాలోనున్న స్టోర్సు అన్నిటికంటె ఆదర్శంగా పనిచేసింది," అని రిమార్కుచేశాడు.

స్టోర్సును విచ్ఛిన్నంచేయుటకు జమీందారీ అనుచరవర్గంచేసిన ప్రయత్నాలు—అట్లుచేయుటలో వాళ్ళ ఆశయాలేమిటి?:

పైవిధంగా ప్రజలు తమకోసం స్థాపించుకొన్న సహకారసంస్థను విచ్ఛిన్నంచేయుటకో, లేక తమ హస్తగతం చేసుకొనుటకో స్వార్థపరులైన జమీందారీముఠా తీవ్రప్రయత్నాలుచేయ మొదలిడింది. వీళ్ళీవిధంగా చేయుటకు రెండు కారణాలున్నాయి. అందు మొదటిది వారి స్వార్థానికి దెబ్బతగులుట. చల్లపల్లిలో జమీందారీ అనుచరులైన కొంతమంది పెద్దరైతులు, ఆగ్రామాలలో ప్రజలను దోచుకొని వారి ఆస్తులను పెంచుకొనేది చాలక, చల్లపల్లిలో వర్తకం సాగించారు. దుకాణాలు పెట్టుకున్నారు. వీరిలో కిర్సనాయిల్ వర్తకులు, బట్టల వర్తకులు కూడా ఉన్నారు. ఈ కిర్సనాయిల్ వర్తకునిద్వారా కిర్సనాయిల్ ప్రజలకు సక్రమంగా అందనందున, 16 గ్రామాలనుండి స్టోర్సుద్వారానే కిర్సనాయిల్ తమకుసప్లయిచేయమని ప్రజలు పిటీషన్లు పెట్టుకున్నారు.

స్టోర్సువల్ల వారి లాభాలకు దెబ్బ తగులుతోంది. అందుచేత ఏవిధంగానైనా సరే స్టోర్సును స్వాధీనంచేసుకుంటే వారి వర్తకానికి పోటీలేకుండా చేసుకొని లాభాలు సంపాదించవచ్చును. రెండవకారణం—స్టోర్సును చక్కగా నడుపుతూ, ప్రజలకోసం కృషిచేస్తున్న రైతువర్కర్లు, కమ్యూనిస్టువర్కర్లు, ప్రజల విశ్వాసం పొంది పలుకుబడి సంపాదిస్తున్నారు. ప్రజలు తమ సంఘాన్ని బలపరుచుకొంటూ సంఘ చైతన్యం పొందుతున్నారు. ఇలా చైతన్యం పొందటం జమీందారుకు, స్వార్థపరులైన వారి అనుచరవర్గానికి దెబ్బకాదూమరి? అందుచేత ప్రస్తుతం స్టోర్సు నడుపుతున్నవారిమీద విశ్వాసరాహిత్య తీర్మానం తీసుకురావాలని ప్రచారం చేశారు. కాని జనరల్‌బాడీ సభ్యులుకాని, మామూలుప్రజలుకాని వీరి ప్రచారానికి విలువనివ్వలేదు. వీరిని ఎలా విశ్వసిస్తారు? వీరు స్వార్థపరులైన సంగతి ప్రజలందరికీ తెలిసిన విషయమే.

కుటిల ప్రయత్నాలకు తగినశాస్తి

అక్టోబరు 31 న జనరల్‌బాడీ సమావేశం జరిగింది. ఎజెండాలో మొదటి విషయమైన సెక్రటరీ రిపోర్టు యివ్వటం ప్రారంభమయింది. రిపోర్టు మొదలుపెట్టగానే ప్రారంభించారు జమీందారీవర్గం అల్లరి చేయుటకు. అందులో ముఖ్యులు రాజగోపాల్ ప్రసాద్, చంద్ర విద్యాసాగరయ్య, మూలెంపాటి వెంకటకృష్ణయ్య. కొన్ని కుంటి ప్రశ్నలువేశారు. ప్రశ్నలకుఅధ్యక్షుడు సమాధానమిస్తుండగానే అధ్యక్షుని టేబిల్ దగ్గరలో నున్న రాజగోపాలప్రసాద్ మినిట్‌బుక్కును సంగ్రహించి తన ముఖావైపుకు విసిరాడు. ఈ దుర్నీతిని సహించలేక ప్రక్కనున్న జనరల్‌బాడీసభ్యులలో ఒకరిద్దరు ఆచర్యకు తగినట్లు బుద్ధిచెప్పారు. మినిట్‌బుక్కును వారిచేతులనుండి కాపాడి మరల ప్రెసిడెంటుకు అప్పగించారు. జమీందారీ అనుచరులు, ఇక అక్కడ నిలిస్తే వరువుదక్కదని, బ్రతుకుజీవుడా అంటూ ఆనాటికి బయటబడ్డారు. వీరిని ప్రజలందరూ అసహ్యించుకున్నారు.

ఈ ఘటన జరిగినప్పటినుండి వారిలో ఆందోళన మరింత ఎక్కువయింది. పిచ్చిప్రజల ముందు తామేఆట ఆడినా సాగుతుందనుకున్నారు. కాని చైతన్యంపొందినప్రజలు వారి ఆట కట్టించారు. మినిట్‌బుక్కును కాజేయుటద్వారా స్టోర్సును స్వాధీనం చేసుకుందామనుకున్న ప్రయత్నం భగ్నమయింది. పైగా అవమానం జరిగింది. ఇక ఏవిధంగానైనా స్టోర్సునే రద్దుచేయించాలన్న పట్టుదల ప్రబలింది. 14 పాయింట్లతో ఒక పిటీషన్ పెట్టారు. జమీందారీ పలుకుబడి అంతా ఉపయోగించారు. కాని అంతవరకు స్టోర్సుకున్న చరిత్రనుబట్టి రద్దుచేయించుటకెంత తంటాలుపడినా అవకాశం లేకపోయింది. వారుపెట్టిన 14 పాయింట్లలో దేనినీ రుజువుచేయలేకపోయారు. ఇక క్రిందటి జనరల్‌బాడీలో మిగిలిపోయిన ఎజండాను చర్చించుటకై నవంబరు 28 న వేసుకున్న జనరల్‌బాడీ సమావేశంలో తమ బలాన్నంతనీ ప్రదర్శించాలనుకున్నారు. దౌర్జన్యంచేతనైనా సాధించాలనుకొన్నారు.

సాక్షాత్ ఎన్నికల తతంగమే

నవంబరు 1 మొదలు రేయింబవళ్ళు ప్రచారం సాగించారు. పెదప్రోలు దేవాలయం పడగొట్టి లైబ్రరీ కడుతున్నారనే నేరంమోపి, 19 మందిపై 144 సెక్షన్ తీసుకువచ్చి వారిని స్టోర్సు జనరల్‌బాడీకి హాజరవకుండా చేద్దామనుకున్నారు. నవంబరు 28 సమీపించినకొలదీ వారికి వెర్రిగంగిర్లెత్తినాయి. జమీందారీ ముఠా చేసిన ప్రయత్నాలు చెప్పాలంటే, జిల్లాబోర్డుఎన్నికలసందర్భంలో ఈముఠా అవలంబించే పద్ధతులు జ్ఞాపకంచేస్తే సరిపోతుంది. అటు డిపార్టుమెంటువారిచుట్టూ, యిటు జనరల్‌బాడీ సభ్యులచుట్టూ తిరగనారంభించారు. జనరల్‌బాడీ సభ్యులమీద ఎన్నిరకాల ఒత్తిడి తీసుకురావాలో అన్నివిధాల తీసుకొచ్చారు. జమీందారుతోఉన్న లావాదేవీలన్నీ పురస్కరించుకొనిభయపెట్టారు. జమీందారుకు ఓటిస్తావా? కమ్యూనిస్టుపార్టీకిస్తావా? అనిబెదిరించారు. సముద్దార్లందరికీ సభ్యులను వెంటబెట్టుకురావలసిందిగా కోటలోనుండి సర్క్యులర్లు జారీచేయబడినవి.

నవంబరు 28 జనరల్‌బాడీ సమావేశం రోజు

సమావేశానికి ముందే రెండురోజులనుండి కోటలో జమీందారు మకాంవేశాడు. రైతులందరికీ కబురుచేశాడు. ఇక ఆరోజు జమీందారుగారి కార్లు జనరల్‌బాడీ సభ్యులున్న 22 గ్రామాలకు తిరిగినవనే చెప్పాలి—కొందరికి ఆశపెట్టి, కొందరిని భయపెట్టి యిలా అనేక రకాలుగా కార్లలో తీసుకొచ్చి దింపారు. ఇక స్టోర్సు తరఫున వచ్చేవారు కాలినడకను బయలుదేరారు. వీరిలో స్త్రీలుకూడవున్నారు. ఒంటిగంటకు సమావేశంప్రారంభం. చల్లపల్లి జమీందారుస్కూలులోనే సమావేశం ఏర్పాటు చేయబడింది. ఇక స్కూలుముందు ఆనాడు పెద్ద కోలాహలము, దౌర్జన్యం ప్రయోగించుటకు జమీందారీముఠా కొంతమంది త్రాగుబోతులను ప్రోగుచేశాడు. డిప్యూటీకలెక్టరు వస్తాడనీ, భూము లిప్పిస్తాడు రమ్మనీ, మోసపుచ్చి కొంతమంది కూలీలనుతీసుకువచ్చారు. ఈ విధంగా తీసుకువచ్చిన 200 మందితోతమ బలాన్ని ప్రదర్శించి భయపెట్టాలనుకున్నారు. ఆనాడు పెద్ద కొట్లాట జరిగిపోతుందని జమీందారీముఠా తాలూకా అంతా ప్రచారంచేసింది. ఈవిధంగా భయపెట్టి జమీందారీవర్గానికి వ్యతిరేకంగా ఓటుచేసే వారిని రాకుండాచేయాలని వీరిపూహ. కాని 1 గంట అయ్యేసరికి జనరల్‌బాడీసభ్యులు 750 మందికి 700 హాజరయ్యారు.

జమీందారీముఠాకు ఆశ్చర్యాన్ని కలుగజేసే సంఘటన

జమీందారు తరువాత జమీందారు అంతటివాడు నాయుడమ్మగారు, ఎస్టేటుదివాను, మేనేజరు, సమావేశానికి హాజరయ్యారు. వారి వెనుక అనుచరవర్గము, ఆవెనుక హృదయమంతా యిటే వున్నప్పటికీ అనేకవిధాలుగా జమీందారుచేతిలో యిరుక్కుపోయి తప్పనిసరి అయివచ్చిన కొంతమంది రైతులు. రెండోవైపున, తమసంస్థను కాపాడుకోవాలి, ఆసంస్థను దుర్వినియోగం చేసే స్వార్థపరుల చేతుల్లోకి పోనీయగూడదు, అనే పట్టుదలతో కాలినడకనువచ్చికూర్చున్నరైతులు, కూలీలు, 30 మంది స్త్రీలు. ఇది జమీందారీవర్గానికి తలవంపైపోయింది. ఆశ్చర్యాన్ని కలుగజేసింది. జమీందారు నెదిరించి, ప్రత్యేకంగా, ధైర్యంతో వారి ఎదుటనే 'మేము మీకు వ్యతిరేకం' అనేటట్లు కూర్చుండుటకు ఎస్టేటు చరిత్రలో యిదే ప్రథమ పర్యాయం. ఇది ప్రజలకు, ప్రజాసంస్థలకు పెద్ద విజయం.

డిపార్టుమెంటువారి బలహీనత

1 గంట యగుసరికి సమావేశపు హాలంతా క్రిక్కిరిసిపోయింది. జమీందారీముఠా ఇన్ని ప్రయత్నాలుచేసినా, స్టోర్సుతరపున కూర్చున్న ప్రతినిధులకు మెజారిటీ వున్నది. ఈసమావేశంలో ముఖ్యంగా ఎజెండాలో చర్చించవలసిన విషయాలు బడ్జెటునుగురించీ, పెట్టుబడిని పెంపుచేయుటనుగురించీ, యూనియన్ డెలిగేటును ఎన్నుకొనుటను గురించీ. డెప్యూటీరిజిస్ట్రారు ఒకవైపున తన ఏరియాలలోనున్న స్టోర్సు అన్నింటికంటె చల్లపల్లి స్టోర్సు ఆదర్శంగా పనిచేసిందన్నాడు. దీని నింకా అభివృద్ధిలోకి తీసుకుపోవచ్చునన్నాడు. ఇంత అభివృద్ధికి తీసుకువచ్చినందుకు ప్రస్తుత మేనేజిమెంటును డిపార్టుమెంటు తరపున, సభ్యులందరితరపున అభినందిస్తున్నానన్నాడు. కాని, మరోవైపున, స్టోర్సులో కలతలున్నాయి కాబట్టి క్రొత్త మేనేజిమెంటును నామినేటుచేయుటకు తనకు సర్వాధికారమీయమన్నాడు. లేకున్న అసలు స్టోర్సునే రద్దు చేస్తానని బెదరించాడు. చివరకు నామినేషన్‌కు జనరల్‌బాడీ అనుమతిని పొందాడు. ఈవిధంగా చేయుట కో-ఆపరేటివు ఉద్యమానికి తీరని కళంకము. ప్రజాతంత్రానికి విరుద్ధము. స్టోర్సు సరిగా పనిచేస్తున్నపుడు ఆ మేనేజిమెంటునే నిలపాలిగాని, రద్దుచేస్తాననడం సబబుకాదు.

కాంగ్రెసు ప్రతిష్ఠను కాంగ్రెసువాదులు నిలిపారు

జమీందారీముఠా ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కాంగ్రెసువాదులులొంగలేదు. పురిటిగడ్డ, నాగాయితిప్ప, వక్కలగడ్డ, కాంగ్రెసువాదులందరూ ప్రజాపక్షంతో చేతులుకలిపారు. కాంగ్రెసు గౌరవాన్ని నిలబెట్టారు.

కాని ప్రముఖకాంగ్రెసువాదియనిపేరొందిన గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు, ఒకవైపున జమీందారీముఠా ప్రజాసంస్థలను బలహీనపరచుటకు యిన్ని ప్రయత్నాలు చేస్తుంటే, యింటివద్ద చేతులుముడుచుకొని కూర్చొనుట ఆశ్చర్యకరము. (తరువాయి 6 వ పేజీలో)

ఇది వరికోతకాదు ★ వర్గవైషమ్యాలకే ఊచకోత!

డిసెంబరు 11 వ తేదీ వచ్చేసింది పాములపాడు (కృష్ణాజిల్లా) లో ప్రజల ఉత్సాహాని కంతులేదు. రైతులు - కూలీలు, స్త్రీలు - పురుషులు, బాలురు - వృద్ధులు, అన్ని కులాలవారు, అన్ని మతాలవారు, ఊరేగింపులో చేరేరు. మొత్తం 300 మంది ప్రజలు బారులుతీరి, ఒకచేత్తోఎర్రజెండా, రెండోచేత్తో కొడవలి, పుచ్చుకుని, జయజయధ్వానాలతో, ఫాసిస్టు వ్యతిరేక నినాదాలతో, కరువు పాటలతో, ముందుకు సాగి పోతున్నారు?

ఎక్కడికి?

పంటచేనువద్దకు. పచ్చగా పండి, కోటి చేతులతో ఆహ్వానిస్తూన్న వరిచేను వద్దకు. కరువుబాధతో కుమిలిపోతూన్న సోదర దేశీయుల్ని రక్షించే నిమిత్తం వరికోత కోయడానికి. బెంగాల్ ఘటనలే మన ప్రాంతాలలో కూడా సంభవించకుండా ప్రజల్ని కాపాడడానికి.

పాములపాడులో రైతుసంఘం పనిచేస్తూంది. కూలీసంఘం పనిచేస్తూంది. మహిళా సంఘం, బాలసంఘం, అభివృద్ధి చెందుతున్నాయి. ఇన్ని సంఘాలవారూ ఆరోజున చైతన్యంతో అధికాహారోత్పత్తి సమస్యమీద భుజం, భుజం కలిపి, ఒక సమిష్టికుటుంబం మాదిరిగా పనిచేయసాగారు. ఇతరపనులన్నీ మానుకొని, పంటచేనువద్దకు వెళ్తున్నారు. తొలిపంటను స్వయంగాకోసి; ఆనందంగా అనుభవించడానికి వెళ్తున్నారు. ఆ ఒక్కరోజున తాము సంపాదించిన శ్రమ ఫలితాన్ని గ్రామవ్యవసాయకూలీ సంఘానికి కానుకగా యివ్వడానికి నిశ్చయించుకున్నారు.

215 గురు రైతులు-కూలీలు చేలో ప్రవేశించారు. 3వరుసలలో 115 గురు పురుషులు. ఒక వరుసలో50 మంది స్త్రీలు. మరొక వరుసలో 50 మంది బాలవీరులు. అంతా 5 వరుసలలో నిలబడ్డారు. అందరూ కొడవళ్ళు పైకెత్తి. "స్వతంత్రభారత్‌కీ జై". "రైతు సంఘాలకు జై" ", కూలీసంఘాలకు జై", మొదలైన నినాదాలతో దిక్కులు పిక్కటిల్ల జేశారు. తరువాత

పాడవే పాడవే తుమ్మెదా, మంచి
పాటలెన్నో పాడు తుమ్మెదా
జర్మనీ జాపాను తుమ్మెదా, గొప్ప
జనహంతకులు వారు, తుమ్మెదా

అంటూ కోత ప్రారంభించారు.

సాయంత్రానికి వరికోత పూర్తి అయింది. 7-30 గంటలకు పల్లెలో మళ్ళీ ఊరేగింపు, తరవాత బహిరంగసభ. నాగిరేశ గురవయ్యగారు అధ్యక్షతవహించారు. కామ్రేడ్ పొట్లూరి సుందరం నేటి కరువు పరిస్థితిని గురించి, కూలీలు - రైతులు ఐక్యమై అధికాహారోత్పత్తికి ముందంజవేయవలసిన అవసరాన్ని గురించి ఉపన్యసించారు.

కూలీసంఘం అంటే గిట్టని ఒక ధనిక రైతు యీ ఉద్యమానికి యెదురీత ఈదాడు. తన పొలంలో కట్టివేత ఆ రోజున విధిగా జరగవలసిందేనని పట్టుదలవహించి. కొందరిని చీలదీయాలని ప్రయత్నించాడు. కాని, విఫలుడయాడు. "నేనెంత ప్రయత్నించినా, మీ సంఘంమాటే గెల్చింది. నా మాట ఏమి గెల్చింది?" అని వాపోయాడు, పాపం!

ఇలాగే, రావులపాడు గ్రామంలోకూడా 12 వ తేదీని గ్రామస్థులు యావన్మందీ ఇతర పనులకు స్వస్తిచెప్పి, కోతలవేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆనాడు గ్రామంఅంతా రైతు-కూలీ నినాదాలతోనూ, తాషామర్పా, డామడోలు, బాకాలతోను ప్రతిధ్వనించింది. 200 మంది కూలీలు-రైతులు ఊరేగింపులో పాల్గొన్నారు. కోతలలో పాల్గొన్నవారు 84 గురు. వీరిలో 30 మంది కూలీలు, 54 గురు రైతులు. రైతులలో 10 యకరాల పైన పొలంగలవారు 5 గురు. మిగతా 49 గురు 5 యకరాలకంటే తక్కువ పొలం ఉన్నవారు. 20 మంది స్త్రీలలో 10 మంది రైతు స్త్రీలు. ముస్లింకూలీలు - స్త్రీలు, పురుషులు-మొత్తం 7 గురు. రైతుస్త్రీలు ఎన్నడు పొలానికివెళ్ళి పనిచేసినవారుకారు. కాని, ఉత్సాహంతో సాయంత్రంవరకు పనిచేశారు!

అన్నిటికంటె చిత్రమైన విషయం: వృద్ధులుకూడా కోతలలోపాల్గొని, యువకులకు ఆశ్చర్యం కలుగజేశారు. పాలడుగు లక్ష్మమ్మగారి వయస్సు 70 సంవత్సరాలు. జంగా వెంకటరత్నమ్మగారి వయస్సు 60 సంవత్సరాలు. కొప్పై నాగమ్మగారి వయస్సు 55 సంవత్సరాలు. కొప్పై మాణిక్యమ్మగారి వయస్సు 50 సంవత్సరాలు. పనిచేయలేకపోయినా, యితరులు చేస్తూంటే చూచి ఆనందించడానికి, 85 సంవత్సరాల వృద్ధు బెల్లపు రత్తయ్యగారు ఎర్రజెండాను చేబూని, చేనువరకు నడిచివచ్చారు!

కోత పూర్తికాగానే రాత్రి 9 గంటలకు బహిరంగసభ జరిగింది. బెల్లపు నాగయ్యగారు అధ్యక్షత వహించారు. ఉపన్యాసకులు కామ్రేడ్స్ మంగపతిరావు, లక్ష్మయ్య.

ఈ గ్రామ వ్యవసాయకూలీ సంఘానికి అధ్యక్షుడు షేక్ హుస్సేన్ సాహేబ్.

కూలీలు, రైతులు కోతకోసేటప్పుడు "ఇలాగే గ్రామంలో స్త్రీలు - పురుషులు యావన్మంది సమిష్టిగా పనిపాటలు చేసుకొని, వచ్చిన ఆదాయాన్ని ఉమ్మడిగా అనుభవిస్తే, ఎంత హాయిగాఉంటుంది!" అనుకొంటూ తీయని కలలుగన్నారు.

నానపాములలోకూడా 13 గురు కూలీలు, 7 గురు రైతు యువకులు, 5 గురు కూలీ స్త్రీలు, మొత్తం 25 గురు కోతకోసి, తమకొచ్చిన కూలిని సంఘానికిచ్చారు. పైమూడు గ్రామాలలో షుమారు 22 యకరాలలో కోతలుకోసి, వచ్చిన రు. 118-8-0 ను కూలీ సంఘాలకు విరాళంగా యిచ్చారు.

ఉప్పుగల్లులోకూడా 12 వ తేదీని

"ఓసాయీబన్నయ్య - ఓసాయీబన్నయ్య
నీవూనే కలిసుండీ - నిలిచీపోరాలన్న

అనే క్వారీపాటను పాడుతూ యువకులు కోతలలోపాల్గొన్నారు. మనిషి 1 కి రు. 1 చొప్పున కూలి యివ్వబడింది. దాన్ని వ్యవసాయ కూలీసంఘాని కిచ్చారు.

ఈ విధంగా గ్రామాలలో అన్నివర్గాల ప్రజలు, అన్నికులాలవారు, స్త్రీలు-పురుషులు కలిసి, పంటను స్వయంగా కోసి, ఆ శ్రమ ఫలితాన్ని వ్యవసాయ కూలీ సంఘాని కిస్తున్నారు. ఏ గ్రామాని కా గ్రామం, ఆహార సమస్యను పరిష్కరించుకోవడం ఎలాగో మార్గం చూపుతున్నారు. ఇతర గ్రామాల ప్రజలుకూడా యిలాగే ఐక్యతతో కార్య సాధనకు ముందడుగువేస్తే, ఆహారసమస్యను పరిష్కరించుకోవచ్చు.

కష్టజీవులపార్టీని కష్టపడి పోషించుకొంటున్నారు!

కమ్యూనిస్టుపార్టీకి ధనం ఎక్కణ్ణుంచి వస్తోంది? 800 మంది పార్టీ హోల్‌టైమర్లకు ఎలవెన్సులు ఎవరిస్తున్నారు? ఈ ప్రశ్నకు జవాబు తెలుసుకోవాలంటే, ఎంతో దూరం వెళ్లనక్కరలేదు.

కృష్ణాజిల్లా కాటూరు గ్రామంలో స్థానిక పార్టీ ముఖ్యులు, సానుభూతిపరులు, కలిసి యీ నెల 11, 12 తేదీలలో కడియాల నాగభూషణంగారి పొలంలో కట్టేతవేయగా వచ్చిన రు. 116లు పార్టీకి విరాళంగాయిచ్చారు. వీరందరూ రైతు-కూలీల బిడ్డలు.

ఇలాగే తెనాలి తాలూకా కంచెర్లపాలెంలో 6 వ తేదీని 65 గురు రైతు - కూలీ యువకులు 10 యకరాల పొలంలో కుప్పలువేసి, పార్టీ ఫండుకు రు. 60 లు సంపాదించారు. 20 మంది వ్యవసాయకూలీలు పార్టీని తమ సొంతపార్టీగా యెంచి, పొలంలో పనిచేశారు.

8వ తేదీని పమిడిమర్రు గ్రామవ్యవసాయ కూలీసంఘంవారు 3 యకరాల 60 సెంట్లుకోసి, వచ్చిన కూలిని పార్టీకి విరాళంయిచ్చారు.

14 వ తేదీని, గుంటూరు తాలూకా నిమ్మగడ్డవారిపాలెంలో 18గురు యువకులు 4మైళ్ళ దూరంలో ఉన్న సౌపాడు మాగాణీవరకు ఊరేగింపుగా వెళ్లి, వరికోతకోసి, ఆవచ్చిన రు. 22 ను కమ్యూనిస్టుపార్టీ నిధికి యిచ్చివేశారు. ఇనుగంటి వెంకటస్వామిగారు 60 ఏండ్ల వృద్ధు. ఆయన ఊరేగింపుతో వచ్చి, యువకుల త్యాగదీక్షను స్వయంగా చూచి ఆనంద పరవశుడయాడు.

పశ్చిమగోదావరిజిల్లాలో నవుడూరు గ్రామ వ్యవసాయకూలీ సంఘంవారు హరిజనపేటలో యింటింటికి రు 0-8-0 చొప్పున మొత్తం రు. 40 వసూలుచేసి, కమ్యూనిస్టుపార్టీకి విరాళంగా యిచ్చారు.

రైతు ఉద్యమాన్ని ఎదుర్కోవడం ఏటికెదురీదడమే అవుతుంది

తూర్పుగోదావరి జిల్లాలో పిఠాపురం ఎస్టేటుకు చెందిన మందపల్లి, ఏనుగులమహల్, అనే గ్రామాలు గోదావరి ఏటిగట్టును చేరి యున్నవి. ఈ సంవత్సరం వరదలవల్ల గట్టు తెగిపోయే ప్రమాదం ఏర్పడింది. వెంటనే రైతులు ప్రభుత్వోద్యోగులవద్దకు, ఎస్టేటు ఉద్యోగులవద్దకు, రాయబారం వెళ్లి. గట్టుబాగుచేయించవలసిందని కోరారు. కాని, వారు తమకేమీ సంబంధంలేదని జవాబిచ్చారు. అప్పుడు రెండు గ్రామాల ప్రజలు ఒక కమిటీని ఎన్నుకొని, అందరూ కలసి గట్టుతెగిపోకుండా కాపాడగలిగారు. ఎస్టేటుకు చెల్లించవలసిన లంకల వేలంపాట తాలూకు ధరావతు సొమ్మను కమిటీయే వసూలుచేసి గట్టువేసింది. గ్రామ తగాదాలను పరిష్కరించి, గ్రామైక్యతను నెలకొల్పింది. ఈ విధంగా రైతులు సంఘీభావంతో ముందు కొస్తుంటే, మందపల్లి ఎస్టేటు కరణం యేటికి ఎదురీద సాగాడు. పన్నును ఎగగొట్టడానికి కమిటీ ఏర్పడిందంటూ. జమీందారుకు తప్పుడు రిపోర్టులు యిప్పించాడు. కమిటీ సభ్యులు కొందరు రౌడీలని, తనను చంపడానికి ప్రయత్నిస్తున్నారనీ, జిల్లాపోలీసుసూపరింటెండెంటుకు అబద్ధపు పిటీషను పెట్టాడు. విచారణచేయగా ఈ ఆరోపణలన్నీ కల్పితమని రుజువైంది. ఇప్పుడు మరొక యెత్తువేస్తున్నాడు. కమిటీ సభ్యుల జిరాయితీ భూములకు రహస్యంగా ఎస్సెస్సులుపెడుతున్నాడు. బకాయిలు వసూలు కావనే నెపంమీద, రైతులకు తెలియకుండా, పంటల్ని వేలంపెట్టాలని ప్రయత్నిస్తున్నాడు. ఈ సంగతి ఒకరైతుకు తెలిసి, తాను యివ్వవలసిన రు. 200 కూ. రు. 100 తీసుకు వెళ్ళితే, కరణం తీసుకోనన్నాడు. పూర్తిగా కట్టితేనేగాని, ఎస్సెస్సు నోటీసు పంపకమానని చెప్పాడు.

ఈ పన్నాగాలన్నింటినీ, స్థానిక రైతు వర్కర్లు రైతులందరి సహకారంతో, ఎదుర్కొంటున్నారు.

గొల్లప్రోలు
ఎస్టేటు రైతులపై దాడి

తూర్పుగోదావరిజిల్లాయందలి, గొల్లప్రోలు ఎస్టేటు రైతులపై జమీందారు దాడి ప్రారంభించాడు. వర్షాధారంవల్లనే యిక్కడ పంటలు పండుతాయి. అయినా, జమీందారు పన్నుతో బాటు తీర్వాయికూడా చెల్లించుకోవాలని నిర్ణయించాడు. అసలు పన్నుకు తీర్వాయికలిపి, డిమాండునోటీసులుపంపి, చెల్లించకపోతే, పంటను జప్తుచేస్తామని తెలియజేశాడు. రైతులు పన్నుమాత్రమే చెల్లిస్తాం అన్నారు. కాని, ఉద్యోగస్థులు తీసుకోలేదు. పన్నుకు. తీరువాయికలిపి న్యాయవిరుద్ధంగా కొందరి పంటను జప్తుచేయించారు. రైతుసంఘం, యీ సమస్యమీద రైతులందరినీ సమీకరించింది. పన్నులుమాత్రం టెలిగ్రాం మనియార్డరుద్వారా జమీందారుకు పంపించారు. తాము తీర్వాయి ఇచ్చుకోనవసరంలేదనీ, అందువల్ల జప్తు ఖర్చులతో తమకు నిమిత్తంలేదనీ, రిజిస్టరు ఉత్తరంద్వారా స్పష్టీకరించారు. జమీందారు సొమ్మును తీసుకొని, తీర్వాయికి తరవాత దావా చేయదలచేమని తెలియజేశాడు. కాని, జప్తుఖర్చులుపంపనిచో జప్తుఆస్తి (అనగా చేనుమీదపంట) వేలం వేయబడుతుందనీ, నోటీసు పంపించాడు. ఒకవైపునపన్నుసొమ్మను తీసుకొంటూ, మరొకవైపున్యాయవిరుద్ధమైన తీరువాయికి జప్తుచేస్తామనీ, అందుకని పంట వేలం వేయబడుతుందనీ, చెప్పడం ఎక్కడి న్యాయశాస్త్రమో జమీందారుకే తెలియాలి. అదీగాక, ప్రభుత్వంయొక్క రివెన్యూ ఉద్యోగులద్వారా కాకుండా తన ఉద్యోగస్థులద్వారా జప్తుచేయించడం చట్టానికి వ్యతిరేకం. రైతులు చలించక, ధైర్యంతో నిలబడ్డారు. రైతుల్ని యెలాగైనా లొంగతీయాలనే సంకల్పంతో జప్తు ఆస్తిని రైతులు కోయించివేశారని జమీందారు దావా వేశాడు. జప్తు ఖర్చులకై రైతుల పంటను వేలం వేయిస్తానని గ్రామములో టముకు వేయించాడు. ఈ విదంగా, అధికాహారోత్పత్తిపైదెబ్బతీస్తున్న జమీందారు చర్యను ఎస్టేటురైతులందరూ గర్హిస్తున్నారు. జిల్లారైతుసంఘంవారు యీ సమస్యపై ప్రభుత్వంవద్దకు రాయబారం వెళ్ళబోతున్నారు.

శివపురం కరణం యెత్తులు

చింతలపూడి తాలూకాలో, శివపురం గ్రామ రైతుసంఘం నానాటికి బలపడి, రైతులలో బలం సంపాదించడం ఆ గ్రామ కరణానికి కన్నెర్రగా ఉంది. ఇద్దరు ముగ్గురు పెద్ద రైతులకు, కొంత గోభూమిని అధికాహారోత్పత్తికంటూ యిచ్చి, వారిని తనవైపుకు తిప్పుకున్నాడు. ఒక బీదరైతుమీద అక్రమంగా గండికొట్టి నీరు పెట్టాడని తప్పుడు రిపోర్టువ్రాసి, పెనాల్టీ వగిలించాడు. కాని, రైతుసంఘంద్వారా అతడు కలెక్టరుకుఅప్పీలు చేసి, పెనాల్టీని రద్దుచేయించుకున్నాడు. యుద్ధబాండులను శక్తికొలది కొనిపించుతూ, శక్తిలేనివారిని మినహాయించాలని ప్రచారం చేసే కమ్యూనిస్టులపై, యుద్ధబాండులకు వ్యతిరేక ప్రచారం చేస్తూన్నట్లు కథఅల్లి, అబద్ధపు పిటీషన్లు పెట్టించాడు. 27-11-43 వ తేదీని కొందరు రైతులు యుద్ధబాండులకు సొమ్ము చెల్లించడానికి ఈయనవద్దకు వెళ్ళగా, తనపై దొమ్మీచేయడానికి వచ్చినట్లు పై అధికార్లకు రిపోర్టు పంపాడు. కూలీలను రైతులపై రెచ్చగొట్టడానికి, రైతులవద్ద ఎక్కువకూలి అడగవలసిందనీ, బాకీలు రద్దుచేస్తేనేగాని పాలేరుతనాలు చేయవద్దనీ, కూలీలలో ప్రచారము ప్రారంభించాడు.

కరణం ఇన్ని పన్నాగాలు పన్నుతున్నా, గ్రామంలోని రైతులు - కూలీలు ఐక్యతతో వాటిని పటాపంచలు చేస్తున్నారు. జిల్లా అధికార్లు ఈతనిపై చర్యతీసుకోవడం అవసరం.

5 రెట్లు నీటితీరువ, లేకపోతే జప్తు!

నెల్లూరు తాలూకాలో ముత్తుకూరు, పేడూరు, ఇందుకూరు పేట ఫిర్కాల భూములు కాలువల పారుదల వల్ల సాగుచేయబడుతున్నాయి. ఈ సంవత్సరం ప్రతి సంవత్సరం కంటె ముందుగానే సకాలంలో పెన్నానదికి నీరురావడంవల్ల,(తరువాయి 5 వ పేజీ)

బాలబాలికలకు

స్టాలిన్ పేరు మీరు వినేవుంటారు. స్టాలిన్ రష్యాదేశానికి నాయకుడు. ఒక్క రష్యాదేశానికేకాదు. ప్రపంచంలో వుండే ప్రజలందరికీకూడ ఆయన తండ్రి వంటివాడు. పూర్వం రష్యాదేశాన్ని జారుచక్రవర్తి పరిపాలించేవాడు. ఈ చక్రవర్తి చాలా దుర్మార్గుడు. రైతులను, కూలీలను బీదప్రజలను పీడించుకుతినేవాడు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని, కూలీలు చెమటోడ్చి తయారుచేసిన సరకుల్ని ఆ చక్రవర్తి లాగేసుకునేవాడు. అవన్నీ పెట్టుకుని అనుభవిస్తూ, దర్జాగా కులుకుతూ వుండేవాడు. ప్రజలు మాత్రం తిండిలేక, కట్టుకోడానికి బట్టలేక, వుండడానికి మంచి ఇళ్ళులేక, చదువులేక, ఏమీలేక నానా అవస్థలు పడేవారు. ఇలా వుండగా స్టాలిను, లెనినుతో కలసి ప్రజలందరినీ ఐక్యం చేసి జారుచక్రవర్తిని పీకిపారేశాడు. ప్రజల ప్రభుత్వం ఏర్పాటుచేశాడు. ప్రజలంతా సుఖంగా వుండేలాగ చేశాడు. అంతేకాదు. ఈనాడు హిట్లరు, కలియుగ నరకాసురుడులాగ ప్రపంచాన్నంతా ఆక్రమించుకుని ప్రజలను బానిసలుగా చేయాలని బయలుదేరితే, హిట్లరు సైన్యాలని తుక్కురేగ గొడుతున్నాడు. తన ఎర్రసైన్యంతో, అన్నిదేశాల ప్రజలకుకూడా రష్యాలోలాంటి సౌఖ్యంగావుండే ప్రజారాజ్యాలను ఏర్పాటుచేయడానికి స్టాలిన్ పనిచేస్తున్నాడు.

★



చిన్నతనంలో కామ్రేడ్ స్టాలిన్

ఈ ప్రపంచ నాయకుడైన స్టాలిన్ పుట్టినరోజు పండగ నిన్ననే (డిసెంబరు 21 వ తేదీ) జరిగింది. ఆయన పుట్టినరోజు పండగ సందర్భంలో మన బాలబాలికలంతా స్టాలిన్ బాల్యాన్ని గురించి తెలుసుకోడం చాలా అవసరం.

స్టాలిన్ చాల బీదలైన కార్మికుల కుటుంబంలో పుట్టాడు. ఆయన తండ్రి చెప్పులు కుట్టేవాడు. తల్లి బట్టలుతికి సంపాదించేది. వాళ్ళ యిల్లుఅంతా పోగుచేస్తే మన యిళ్ళలోవుండే ఒకగది అంతకూడా వుండదు. దానికి గోడలేవుండేవికావు. కర్రచెక్కలే గోడలు, పాపం! గడ్డిపరుపుమీదనే పడుకునేవారు. వాళ్ళమ్మ, వాళ్ళ నాన్న అలాగే కష్టపడి సంపాదించిన కాసినిడబ్బులతోనే సంసారం గడుపుకుంటూ కొడుక్కి చదువుకూడా చెప్పించేవారు.

స్టాలిన్ చాల చురుకైనవాడు. మంచి తెలివిగలవాడు. బళ్లోవేసిన ఏడాదికే రెండుభాషలు (రష్యాభాష, జార్జియన్‌భాష) చదవడం నేర్చాడు. క్లాసులో ఎప్పుడూ ఫస్టుగా వుండేవాడు. నూటికి నూరు మార్కులు తెచ్చుకునేవాడు.

చదువులోలాగనే, ఆటపాటల్లోకూడా స్టాలిన్ అందెవేసిన చెయ్యి. ఆటలన్నిటిలోనూ నాయకత్వం వహించేవాడు బొమ్మలు గీయడం, పాటలుపాడడం అంటే చాలా సరదా. తోటి బడిపిల్లలందర్నీ చేరదీసి సమిష్టి సంగీతాలు, పాటలు నడుపుతూ వుండేవాడు

ఇంకా బడిలో చదువుకుంటూన్న రోజుల్లోనే, తరుచుగా కూలీలనీ, రైతుల్నీ కలుసుకుని, వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ వుండేవాడు. వారికి దరిద్రానికి కారణాలు తెలియజెబుతూ వుండేవాడు. ఒకనాడు స్టాలిన్ పొలాలమీదుగా వెళుతూ వుంటే, ఒక పొలంలో భోజనంచేసి అలసట తీర్చుకుంటున్న రైతులు కొందరు కనబడ్డారు. స్టాలిన్ మెల్లిగా ఆరైతులదగ్గరకు వెళ్ళాడు. అందులో ఒకరైతు పాపం! రొట్టె మంచిది కాకపోయినా, ఎంతో ఆప్యాయంగా, చిక్కుడుగింజల కూరతో కలిపి తింటూవుండడం చూచి, అతని పక్కనే వెళ్ళి కూర్చుని, స్టాలిన్ ఇలా అడిగాడు.

"నీవు ఆచెత్తరొట్టె తింటావేం? నువ్వే దున్నుతావు, పండిస్తావు. నువ్వు ఇంతకంటె మంచితిండి తిని బ్రతకవచ్చునుగా?" అని.

దానికి ఆరైతు ఇలా సమాధానం చెప్పాడు. "నిజమేనాయనా! మేమే పండిస్తాం. పంటను పోగుచేస్తాం. కాని పండినదంతా చక్రవర్తిగారికి, పోలీసులకి, గురువులవారికి, పోతుంది. మాకు మిగిలేది ఎంతోవుండదు."

ఇంక సంభాషణ ఆరంభమైంది. రైతులు అంతదరిద్రంలో ఎందుకున్నారో, వారిని పీల్చిపిండేదెవరో, శత్రువులెవరో, మిత్రులెవరో, అంతా వారికి బోధపడేలాగ సులభంగా చెప్పాడు. రైతులకి ఎంతో ఆనందం కలిగింది. ఇంత చిన్నతనంలో ప్రపంచాన్ని గురించి అంత చక్కగా అర్థం చేస్తున్నందుకు ఆశ్చర్యపడ్డారు. అప్పుడప్పుడు తమ దగ్గరకువచ్చి విషయాలుచెబుతూ వుండమని కోరారు.

ఆదివారాలు, సెలవులు వచ్చాయంటే చాలు, స్టాలిను స్నేహితులను వెంటవేసుకుని, పొలాలమీద తిరుగుతూ రైతులందరితోను వారి కష్టసుఖాలు చర్చిస్తూ వుండేవాడు.

స్టాలిన్ బడిలో తోటి విద్యార్థుల నందరినీకలిపి ఒక వ్రాతపత్రికను నడుపుతూ వుండేవాడు. అందులో విద్యార్థులు తమకు తెలిసినవిషయాలమీద చక్కగా వ్యాసాలు, కథలు, పద్యాలు వ్రాస్తూ వుండేవారు. స్టాలిన్ మంచిమంచి పద్యాలుకూడా వ్రాసేవాడు. అవి చాలామంది మెచ్చుకునేవారు. స్టాలినువ్రాసినపద్యాలలో ఒకటిచూడండి.

" హద్దుపద్దూలేని కాయకష్టంచేసి
వంగిపోయిన నడుముతో
కుంగిపోయిన కర్షకుండే
బానిసత్వపు బ్రతుకుతో
అణగిపోయిన మానవుండే
ఐకమత్యము కూడగట్టుకు
రెక్కబలమున లేచినిలచిన
ఈర్ష్యతో నిల పర్వతంబులు
సహితమప్పుడు చూపులన్ ప్రసరింపకున్నె!"

స్టాలినుకు చరిత్ర పుస్తకాలన్నా, సైన్సు పుస్తకాలన్నా ఎంతో యిష్టం. మానవసమూజం ఎలా మార్పుచెందుతూ, అభివృద్ధి పొందుతూ వస్తోందో, మొదలైన పరిణామ శాస్త్రాన్నీ, ఫ్రెంచి మహావిప్లవం, మొదలైన వివిధదేశప్రజల స్వాతంత్ర్య పోరాటాలు, చరిత్రలు, రష్యన్ చరిత్ర మొదలైనవి ఎన్నో సంపాదించి చదువుతూ వుండేవాడు! స్నేహితులకు అవన్నీ చదివి వినిపించి, చర్చలు సాగిస్తూవుండేవాడు.

ఇలా చిన్నప్పటినుంచీ అన్ని విషయాలు, శాస్త్రాలు, చక్కగా తెలుసుకుని, ప్రజలలో పనిచేసి, గొప్ప ప్రజానాయకుడయ్యాడు. రష్యా ప్రజల్ని జారుచక్రవర్తి బానిసత్వంనుండి విముక్తి జేసి, ప్రజారాజ్యాన్ని (సోవియట్ ప్రభుత్వాన్ని) నిర్మించాడు. నేడు ప్రపంచంలోని అన్నిదేశాల ప్రజలకీకూడ స్వాతంత్ర్యం, సౌఖ్యం కలుగజేయడానికి పూనుకున్నాడు. ప్రపంచశత్రువైన ఫాసిజాన్ని నాశనంచేస్తున్నాడు.

అలాంటి స్టాలిన్ మన బాలబాలికలకందరికీ నిజంగా ఆదర్శంకాదూ?

— ధొడ్డమ్మ

సోవియట్ సంయుక్త-రాష్ట్రం మనమిత్రరాజ్యం

రచన: డి. యన్. ప్రిట్ | క్రౌన్‌సైజులో 56 పేజీలు
అనుసరణ: సామ్యవాది | వెల అర్ధరూపాయి

పుస్తకాలకు: సంస్కృతి గ్రంథమండలి, పెరంబూరుపోస్టు, మదరాసు.

★

డి. యన్. ప్రిట్ 1941 జులైలో వ్రాసిన గ్రంధాన్ననుసరించి దీన్ని వ్రాశారు. అప్పటికే జర్మనీ సోవియటుపై యుద్ధం ప్రకటించడం, ఆంగ్లో సోవియట్ ఒడంబడిక జరగడం, బ్రిటిషు చరిత్రలోనే పెద్ద మార్పు తెచ్చింది. బ్రిటిషు, సోవియటు ప్రజలమధ్య అన్యోన్య స్నేహం మరింత గాఢమైంది. అయినా అప్పటివరకూ సోవియటు వ్యతిరేక ప్రచారం ప్రబలియున్న బ్రిటనులోని ప్రజలకు సోవియట్ యూనియన్‌నుగురించి విపులంగా తెలియజేయడం అవసరం. ప్రిట్ అందుకెంతో సమర్థుడని వేరే చెప్పనక్కరలేదు. బ్రిటిషు ప్రజలకేగాక మనకుగూడా ఇది ఉపయోగకరం.

ఈ చిన్నిపుస్తకంలో సంక్షిప్తంగా, సోవియటు చరిత్ర, విదేశాంగ విధానం, సోవియట్ - జర్మను సంబంధాలు, సోవియట్ - బ్రిటిషుసంబంధాలు, యుద్ధంపట్ల సోవియటు వైఖరి, మొదలగు సమస్యలను చక్కగా వివరించాడు ప్రిట్.

ఇలాంటి పుస్తకం తెలుగులోకి తెచ్చినందుకు సంతోషించవలసిందే. కాని సంస్కృతి గ్రంథమండలివారు "సామ్యవాది" అనుసరణను పరిశీలించకుండా పుస్తకాన్ని ప్రకటించారు. అందుచే ఏ ఆశయంతో ఈపుస్తకం ప్రచురించారో ఆ ఆశయానికి విరుద్ధంగా, ప్రమాదకరమైన దోషాలు అనుసరణలో దొర్లాయి.

"కమ్యూనిజం" అను శీర్షికక్రింద పెట్టుబడిదారీ దుష్ప్రచారాన్ని తెలియజేస్తో, పెట్టుబడిదారులు కమ్యూనిస్టును ఇలా చిత్రించుతారని ప్రిట్ వ్రాశాడు: "He is in any case anti Social and urpatriotic" దీనికి తర్జుమాచేస్తూ అనువాదకుడు, పెట్టుబడదారులు ఈవిధంగా కమ్యూనిస్టులను చిత్రించుతున్నారన్న విషయం చెప్పకుండానే "ఏదిఎట్లున్నను అతడుమాత్రం దేశప్రేమిగాడు, సహవాసేచ్ఛగలవాడు కాడు," అని వ్రాశాడు. ఇది పూర్తిగా వ్యతిరేకార్థాన్ని ఇచ్చింది.

"సోవియటు-బ్రిటిషు సంబంధాలు" అనే అధ్యాయంలో "డిప్లొమాటిక్ రిలేషన్సు" అన్నదానికి "రహస్య రాజకీయసంబంధాలు" అని తప్పుడు తర్జుమా చేయబడింది. ఈరాజకీయ సంబంధాలలో రహస్యమనేవి ఏమీలేవుకూడా. మరొకచోట "ఒడంబడికల మూలంగా కట్టుబడటానికి మన మంగీకరించం" అని వ్రాశారు. "ఒడంబడికల మూలంగా ఉచ్చులో తగుల్కోము" అని ఉండాలి. కాని పైన చెప్పిన వాక్యం "మనం ఒడంబడికలకే కట్టుబడి నిల్వమనే" అర్థం వస్తోంది.

ఇవి క్షమింపరాని దోషాలు. ఇంకా అనువాదంలో కొన్ని స్వల్ప దోషా లున్నాయి. దేశం, లేక ప్రభుత్వం అని ఉండవలసినచోట "రాష్ట్రం" అని వాడారు.

"National in form, Socialist in Content" అన్నదానికితర్జుమా "రూపంలో జాతీయంగాను, ఉత్సాహంలో సామ్యవాదులుగాను" అని చేశారు.

"Hands off Russia" అన్నదానికి ముక్కస్యముక్క అనువాదం చేసి "రష్యాపై చేతులు తీయండి" అని వ్రాశారు. దీనికన్న "రష్యాజోలికి పోవద్దు" అంటే పోయేది.

సంస్కృతి గ్రంథమండలి ఇకముందు ప్రచురించే గ్రంధాలలోనైనా శ్రద్ధతో అనువాదాలను, అనుసరణలను పరిశీలించి ప్రకటించాలని కోరుతున్నాం.

(4 వ పేజీ తరువాయి) రైతులు ముందుగానే కొన్ని ప్రదేశాలలో కేసరి, జి. బి. 24, పైరు పెట్టి, ఆగస్టునాటి సాగుబడి పూర్తిచేయడంవల్ల, రెండవ కారుకు అవకాశం కలిగింది. కాని, ప్రభుత్వం నిర్ణయించిన కాలం ఆగస్టు 15 తరువాత, స్థానికాధికారులు దీన్ని ఆధారంగా చేసుకొని, పైఫిర్కాలలో కొన్ని గ్రామాలలో స్థానికాధికారులు మామూలు తీరువ రేట్లరన్న 5 రెట్లు జాస్తి చెల్లించకపోతే జప్తుచేస్తామని ప్రకటించారు. అదివరకు జిల్లా రైతుసంఘం వారు జూన్ నెలలో కలెక్టరు వద్దకు రాయబారం వెళ్లి, కేసరిపైరుకు అనుమతిని కోరగా, పెట్టుకోవచ్చునని, పెనాల్టీలు విధించబడవనీ, జవాబు చెప్పారు. వెంటనే కలెక్టరు స్థానికాధికారులకు ఉత్తరువు పంపి, అధికాహారోత్పత్తికి ఆటంకాలు కలగకుండా తోడ్పడవలసిందని కోరుతున్నాం.

ముస్లిం జాతీయ వాదులపై చరిత్ర వేసిన బాధ్యత

కాంగ్రెసు ముస్లిం ప్రముఖుల సమావేశం

— సజ్జద్ జహీర్

కాంగ్రెసు ముస్లింలనుగురించి తలొక విధంగా అనుకొంటున్నారు. కాంగ్రెసు-లీగు ఒడంబడికకు తీరని ఆటంకంగా ఉన్నది వీరే అని లీగుసభ్యులంటారు. ఇక కాంగ్రెసులోని హిందువులా— "మీరు చాల మంచివారేకాని ఏం ప్రయోజనం? ముస్లిములలో మీపలుకు బడి సన్నగిల్లిపోతూంది—" అన్నట్లు వారిని చూస్తున్నారు చాలమంది.

వీళ్ళిద్దరూ ఇలా అనుకోవడం చూచి కాంగ్రెసు ముస్లింలు తబ్బిబ్బవుతున్నారు-బాధ పడుతున్నారు. ఏం చేయాలి? ఏలాంటి త్యాగానికయినా తాము వెనుదీశారా? సామ్రాజ్యవాద సంకెళ్ళనుండి తనదేశం విముక్తి పొంది, భారతీయులందరితోపాటు ముస్లిం సోదరులుకూడా నూతనజీవితాన్ని నిర్మించుకొని సుఖపడడం కోసం అష్టకష్టాల కోర్చి తాము కృషిచేశారే!

ఇంతచేసినా నేడు తామున్న స్థితి ఇది. దీనినుంచి బయటికి మార్గంలేదా? నేటి రాజకీయ ప్రతిష్టంభనను తొలగించడానికి కాంగ్రెసు ముస్లింలు ఏమీ చేయలేరా?

నిష్కల్మష దేశభక్తులు

హాఫీజ్ మహమద్ ఇబ్రహీం (యు. పి.లో లోగడ కాంగ్రెసు మంత్రి); అబ్దుల్లాబ్రెల్వి ('బాంబేక్రానికల్' సంపాదకులు); అబ్దుల్ ఖయాం (పెషావర్ కేంద్రశాసనసభలో కాంగ్రెసు యం. యల్. ఏ.); మౌలానా అహమద్ సయద్ (జమియత్ - ఉల్ - ఉలేమా - ఇ - హింద్ ఆక్టింగు అధ్యక్షుడు) మౌలానా మఫ్తి కిఫాయతుల్లా (జమయత్ - ఉల్ - ఉలేమా కార్యవర్గ సభ్యుడు); డాక్టర్ షౌకతుల్లా అన్సారీ (అజాద్ ముస్లింబోర్డు ప్రధానకార్యదర్శి); మహమద్ అహమద్ కాజ్మి (అహరార్ నాయకుడు, యు.పి. నుంచి కేంద్రశాసనసభ సభ్యుడు) వీరందరు నవంబరు మొదటి రోజుల్లో ఢిల్లీలో సమావేశమయారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి ఆలోచించడానికి ఆసందర్భంలో నేను వారినందరిని కలుసుకున్నాను. మనదేశంలో ముస్లిం రాజకీయాలు తెలిసినవారి కెవ్వరికి వీరు కొత్తకాదు. దేశంలో ముస్లిం జాతీయ భావాలను తీర్చిదిద్దుతున్న వారిలో వీరు ప్రముఖులు.

మొదటి ముగ్గురు, వరుసగా యు. పి., బొంబాయి; సరిహద్దు రాష్ట్రాల కాంగ్రెసు ముస్లిం ప్రముఖులు. మౌలానా లిద్దరూ ఖిలాఫత్ ఉద్యమంనుంచి జాతీయోద్యమంలో వన్నె కెక్కిన యోధులు; మతగురువులుగ లక్షలాది ముస్లింల భక్తిని చూరగొన్నారు. అంతేగాదు. ఏమైనాసరే, సామ్రాజ్యవాదులకు తలవంచని ధీరులుగ గౌరవింపబడుతున్నారు. షౌకతుల్లా తన పెత్తండ్రి, సుప్రసిద్ధ దేశభక్తుడు ఐన డాక్టరు అన్సారి సాంప్రదాయాన్ని నిలబెడుతున్నాడు. మన దేశంలోని ప్రముఖ విద్యాశాస్త్ర వేత్తల్లో ఒకరి కొడుకు కాజ్మి, తండ్రీకొడుకులు నిగ్గుతేరిన జాతీయవాదులు.

హాఫీజ్ ఇబ్రహీం అంతకు కొద్దిరోజుల క్రితమే విడుదలయివచ్చారు. వారే ఈసమావేశాన్ని ఏర్పాటుచేశారు. కాంగ్రెసు - లీగు ఐక్యతను ఎలా సాధించడం? ఇప్పటి ప్రతిష్టంభనను తొలగించడానికి కాంగ్రెసు ముస్లింలు ఏవిధంగా తోడ్పడగలరు? అన్న వే సమావేశంలో చర్చించినప్రధానవిషయాలు. స్వయం నిర్ణయ సూత్రం, పాకిస్థాన్‌ని గురించికూడా చర్చలు జరగడం సహజమే.

మూలసూత్రం

ఈ సమావేశంలో ఎవ్వరేమి మాట్లాడినా ఒక మూలసూత్రం అందరిమాటల్లోనూ కనబడింది. హిందూ - ముస్లిం ఐక్యతకు ఈనాడున్న అవసరం ఇదివరకెన్నడూ లేదనీ, కాంగ్రెసు, లీగు ఐకమత్యం దేశానికెంతో క్షేమకరమనీ, అదే ప్రతిష్టంభనను తొలగించే మార్గమనీ అందరూ అంగీకరించారు. ఈ సమావేశంలో తేలినమరో ముఖ్యవిషయం ఏమంటే—స్వతంత్రభారతదేశం ఒక సమ్మేళనంగా ఉండాలి. అయినప్పటికీ ఈసమ్మేళనంలో చేరే ప్రాంతాలకు విడిపోయేహక్కుతో సహా స్వయంనిర్ణయ అధికారం తప్పనిసరిగా ఉండాలి. ఇంచుమించు ఈ విషయాన్నే స్పష్టపరుస్తూ జమయిత్ ఉల్-ఉలేమా 1942 ఫిబ్రవరిలో ఢిల్లీలోను, అజాద్ ముస్లింబోర్డు 1942 మార్చిలో లాహోరులోను తీర్మానాలు చేశాయి.

క్రిప్సు రాయబారం విఫలమయిన తరువాత కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశమయి, ఏప్రాంతంలోని ప్రజలను కూడ నిర్బంధంగా భారత సమ్మేళనంలో అట్టిపెట్టివేయం అని తీర్మానించింది. అంటే పైపైఖరికి చాలదగ్గరకు వచ్చిందన్నమాటఅని ఈసమావేశంలో అనుకొన్నారు.

సమాధానం కుదురుతుందంటే.

అయితే లీగు విషయం ఏమిటి? ఇక్కడే వచ్చింది చిక్కంతా. కాంగ్రెసుతో ఒడంబడిక కుదుర్చుకోవాలనే పట్టుదల లీగుకి నిజంగా ఉందని వీరిలో యెవ్వరికీ నమ్మకంలేదు. "పాకిస్థాన్ కోరికకు ఒప్పుకుంటే సమాధానం తప్పకుండా కుదురుతుందనే నమ్మకమే నాకుంటే ఆ కోరికకు కాంగ్రెసు ఒప్పుకొనేలా కృషిచేస్తాను. కాని, జిన్నా నిజంగా ఒడంబడిక కోరుతున్నాడని నేను నమ్మను. జైలునుంచి గాంధీజీ ఉత్తరం రాస్తే ఏం చేశాడో చూడండి. కాంగ్రెసుతో ఒడంబడిక కుదరకుండా ఉండడానికి జిన్నా ఏవో సాకులు వెతుకుతుంటాడు.కాంగ్రెసునుప్రతిఘటించడం వల్లనే లీగు నిలబడగలుగుతూంది. ఒడంబడిక కుదిరినట్లయితే ముస్లింలలో లీగు పలుకుబడి తగ్గిపోతుంది." అని వారిలో ఒకరు నాతో అన్నారు.

అంటే ఇతర కాంగ్రెసువాదులవలె కాంగ్రెసు ముస్లింలకుకూడా లీగంటే గాఢమైన అనుమానా లున్నాయన్నమాట.

"స్వయంనిర్ణయకోరికను ఆమోదిస్తున్నామని మీరు స్పష్టంగా ప్రకటించి, కాంగ్రెసు వారిచేతకూడా ఆమోదింపజేస్తే - లీగు దేశభక్తులకు కాంగ్రెసంటే ఉన్న అనుమానాలు పోతాయి. ఐక్యతనుకోరుతూన్న లీగువర్గాలు బలపడతాయి. జాతీయనాయకుల విడుదల కోసం లీగ్‌కూడా కృషిచేసేలా ఒత్తిడి తేవడానికి వారికి అవకాశం చిక్కుతుంది. అంటే ప్రతిష్టంభనను తొలగించడానికి కాంగ్రెసుకు లీగ్ చేయూతగ ఉండే అవకాశం దొరుకుతుందన్నమాట. ఈనాడు కాంగ్రెసు ముస్లింలపైని చరిత్ర పెట్టిన బాధ్యతఇది." అని నేనన్నాను.

తరువాత ఈ విషయం ఒక లీగ్ ప్రముఖునితో మాట్లాడాను. అతనాశ్చర్యపోయాడు. పాకిస్థాన్ సూత్రం అంగీకరించినా, లీగ్ ఒడంబడికకు రాదనుకునేవారున్నారా అన్నాడు. దీనినిబట్టిచూస్తే పాకిస్థాన్ గురించికాదు అభిప్రాయ భేదాలుండడం - పరస్పర విశ్వాసం లేకపోవడం వల్లనే ఐక్యత కుదరకుంటుందని ఆయనకు స్పష్టపరిచాను.

ఢిల్లీ సమావేశంలో తేలిన ముఖ్యవిషయం కూడా ఇదే. ఆప్రముఖులు ఐక్యతయొక్క అవసరాన్ని గుర్తించారు. ఈ ఐక్యతకు పునాది స్వయంనిర్ణయసూత్రాన్ని అంగీకరించడమే అన్న విషయాన్నికూడా గుర్తించారు. కాని దానితోబాటు లీగ్ అంటే విపరీతమైన అనుమానాలు.

"ఏంచేస్తే ప్రయోజన ముంది? మనం ఎంతచెప్పినా లీగువారు వినరు. పైగా మనం జాతి పక్షపాతం చూపుతున్నామని కాంగ్రెసు సోదరులు అనుమానించవచ్చు. కాంగ్రెసు నాయకులు జైళ్లలో ఉన్నారు. మనం ఎంత గింజుకొన్నా వారిని బయటికి తేలేము. వారు వస్తేనేగాని ఏదీ జరగదు. అంతవరకు కాచుకొని ఉందాం—" ఇలాంటి నిస్పృహకు, నిరాశకు ఈఅనుమానాలే కారణం. కాని అనేకులలో ఇలాంటి భావాలు లేవు.

హాఫీజ్ మహమద్ యిబ్రహీంగారు హిందూ - ముస్లిం ఐక్యతకోసం కాంగ్రెసు ముస్లింలనందరినీ సంఘటితపరచడానికి తప్పకుండా కృషిచేస్తారు. దానితో గొప్ప సంచలనం కలుగకమానదు. జైళ్ళలోని ప్రముఖులేమనుకొంటున్నారని అడిగితే, వారిలా అన్నారు.

"జైళ్లలో తనతోటి కాంగ్రెసు దేశభక్తులందరూ బయటికివచ్చి, ప్రతిష్టంభనను అంతమొందించడానికి తహతహ లాడుతున్నారు. ఈ ఆశయంతో బయటనున్న మనం చేసే కృషిని వారు తప్పకుండా ఆమోదించి, బలపరుస్తారు."

విద్యార్థుల స్వయం సహాయం

పత్తికొండ (కర్నూలుజిల్లా) విద్యార్థులకు పరీక్షలు దగ్గరపడ్డాయి. కిరసనాయిలు, కాగితం అత్యవసరమయ్యాయి. స్థానిక విద్యార్థి సంఘ కార్యదర్శి, మరిముగ్గురు కార్యనిర్వాహక వర్గ సభ్యులు తహసీల్దారు దగ్గరకు గత మాసం 13 న డిప్యుటేషన్ వెళ్ళారు. ఆయన కిరసనాయిల్ వెంటనే యిప్పిస్తానని, కాగితం డిశెంబరు (ఈనెల)లో యిప్పిస్తాననీ అన్నాడు. డిసెంబరు 10ని పరీక్షలుప్రారంభం. 8 తేదీన విద్యార్థులు మళ్లీ వెళ్ళారు తహసీల్దారు దగ్గరకు. ఆయన ధోరణివల్ల ఆశ్రే ప్రయోజనం ఉన్నట్లు కనబడలేదు. స్వంత ప్రయత్నంతో కాగితం, కిరసనాయిల్ సప్లయిని పొందాలని విద్యార్థులు నిశ్చయించుకున్నారు. ఆదృష్టితో వర్తకులవద్దకు వెళ్ళారు. వీరి కృషి ఫలించింది. ఒక వర్తకుడు తన దగ్గరున్న స్టాకును తానదివరకమ్ముతున్న ధరకన్నా దజను 0—2—0 తగ్గించి అమ్మాడు. విద్యార్థి నాయకులు దీనిని విద్యార్థు లందరికి అమ్మారు. బీద విద్యార్థుల హాస్టలులోనివారికి విద్యార్థిసంఘం తరఫున ఉచితంగా సప్లయి చేశారు. ఈవిధంగా స్థానిక విద్యార్థిసంఘం విద్యార్థులు పరీక్షలకు కూర్చోగల అవకాశం కలిగించింది.

డిసెంబరు నెలాఖరుకి 20 వేల యువజన సభ్యత్వం

కృష్ణాజిల్లా యువజన సంఘ జనరల్‌బాడీ మీటింగు గతనెల 22 వ తేదీని జరిగింది. వివిధ తాలూకాలనుండి, పట్టణాలనుండి 30 మంది ప్రతినిధులు వచ్చారు. డిసెంబరు నెలాఖరుకి 20 వేల యువజన సభ్యత్వము, 14 వేల బాలసంఘ సభ్యత్వము చేర్పించడానికి కోటాలు తీసుకున్నారు. మార్చి 3 వ వారంలో రాష్ట్ర యువజన సంఘ ప్రతినిధుల సమావేశం బెజవాడలో జరపడానికి నిర్ణయించుకొని, అందుకొక కన్వీనింగు కమిటీ నెన్నుకున్నారు.

(3 వ పేజీ తరువాయి)

జాతీయ యువజనసంఘ స్థాపకుల పాత్ర

తామూ వున్నామంటూ వచ్చారు జమీందారు కబురంపగానే, కమ్యూనిస్టులను, రైతు వర్కర్లను జమీందారీముఠా యీసారి దులిపివేస్తుందేమో చూచి ఆనందిద్దామని. పాపము వీరి యాశలు అడియాసలైనాయి. మరునాడు పెదప్రోలువెళ్ళి జమీందారీ అనుచరుడైన మండవ శీతారామయ్యగారి యింట్లో మీటింగు పెట్టుకొని గుసగుసలాడి పోవాల్సివచ్చింది.

సమావేశ అనంతరం

ఇరుపక్షాలు సభలు జరుపుకున్నారు. రైతుసంఘ ఆవరణలో ప్రజాపక్ష సమావేశం జరిగింది. 400 మంది హాజరయ్యారు. తమ సంఘశక్తిని పెంపొందించుకోవాలనీ, జమీందారు ముఠావాళ్ల చేసే అన్యాయాలు ప్రతిఘటించాలనీ దీక్షతో వెళ్లారు రైతులందరూ. ఇక జమీందారీముఠా జరిపిన సభకు 50 మంది హాజరయ్యారు. ఇదీ వారి నిజమైన ప్రాతినిధ్యము. భయపెట్టి తీసుకువచ్చిన సామాన్య రైతులందరూ వెళ్ళిపోయారు. మిగిలినది జమీందారీ తొత్తులుగాపడియున్న అనుచరవర్గంమాత్రమే. వారు చేసుకొన్న నిర్ణయం రైతుసంఘాన్ని విచ్ఛిన్నముచేయుటకుతామొక ప్రత్యేక రైతుసంఘాన్ని స్థాపించాలని.

ఎస్టేటు ప్రజల కర్తవ్యం

ప్రజల కిది ఒక విజయము. ఒక్కస్టోర్సు విషయంలోనేకాదు. ప్రతి విషయంలోను జమీందారీముఠా ఎస్టేటు ప్రజల కందరికీ చేస్తున్న అన్యాయాలు, అక్రమాలు తెలియనివి కాదు. పైగా సంఘాన్ని విచ్ఛిన్నంచేయుటకు ఎత్తులువేస్తున్నారు. ఎస్టేటులోనిరైతులు, కూలీలు తమతమ సంఘాలలోచేరి,సంఘబలం ద్వారా సంఘటితశక్తితోనే జమీందారీవర్గము యొక్క అన్యాయాలను, అక్రమాలను తొలగించుకొంటూ ముందుకుపోగలరు.

— మానికొండ సుబ్బారావు

యుద్ధసమీక్ష

● రెడ్ఆర్మీ కొత్త దండయాత్ర

● సోవియట్ - జక్ ఒడంబడిక

చర్కాసీని రెడ్‌ఆర్మీ వశపరచుకొంది. నీపరుమలుపులో సాధించిన గొప్ప విజయాలలో ఇది రెండవది. జర్మనులకు సప్లయి కేంద్రంగా వున్న జ్నెమెంకా ఇదివరకే వశమయింది.

చర్కాసీ నీపర్‌తీరాన ఉన్న ముఖ్యరైల్వే స్టేషన్. ఇక్కడనుండి ఒడెస్సాకు, నీపరు మలుపులోకి వెళ్ళే రైలు మార్గాలున్నాయి. కొర్సున్‌చుగ్ - చర్కాసీల సైన్యాలు రెండూ కలిశాయి. ఈ రెండిటిమధ్య నున్న దాన్ నదీతీరభాగంలో పూర్తిగా శత్రువులను తుడిచిపెట్టడానికి వీలయింది. నీపర్ మలుపులో ఇంకా మిగిలియున్న ముఖ్య కీలక స్థానాల కోసం రెడ్‌ఆర్మీ పురోగమించుతుంది. అవి: కిరోవ్‌గ్రాడ్, నికోలమెల్, క్రివాయ్‌రాగ్, నికోపోల్.

కీవ్ రంగంలో జర్మన్ల తిరుగుదాడులను ఆపడానికి ఒక ప్రయత్నంజరిగింది. అయినా జర్మన్ సేనల ఒత్తిడి ఇంకా తీవ్రంగానే ఉంది. జర్మన్లకు చెప్పదగ్గ విజయం సంభవించలేదు. కాని, ఇక్కడ జరిగే యుద్ధాలు స్టాలిన్‌గ్రాడ్, కుర్స్క యుద్ధాలను జ్ఞప్తికి తెస్తున్నాయి, ఆయుద్ధాలలో వలెనే జర్మన్లు కొద్దిరంగంలో ఎక్కువగా కేంద్రీకరించి అపారనష్టాలను కూడా లెక్కచేయకుండా మొండిగా పోరాడుతున్నారు.

కొత్తదాడి

తెల్లరష్యాలో యుద్ధం ఈవారంనుంచి హెచ్చుస్థాయికి పోయింది. సుమారు వారం రోజులక్రితం నెవెల్‌కు దక్షిణంగా సోవియటు సేనలు బ్రహ్మాండంగా దాడిప్రారంభించాయి. జర్మను శ్రేణిలో 50 మైళ్ళ వెడల్పున గండి కొట్టి 20 మైళ్ళు ముందుకు పోయాయి. 2 లక్షల 20 వేలమంది ఎర్రసైనికులు ఈ దండయాత్రలో పాల్గొంటున్నారు. అప్పుడే 20 వేల నాజీసైనికులను హతమార్చి 2 వేల మందిని ఖైదీలుగా పట్టుకొంది రెడ్‌ఆర్మీ. 500 గ్రామాలు నాజీచెరనుండి విముక్తి చెందాయి. రెడ్‌ఆర్మీ శీతకాలంలో పెద్ద ఎత్తున ప్రారంభించిన దాడులలో ఇదే మొదటిదని చెప్పవచ్చు.

నెవెల్ అక్టోబరులోనే వశమయింది. లాట్వియా సరిహద్దుకు 80 మైళ్ళలోఉంది. అక్టోబరులో నెవెల్ వశమయ్యాక ఆరంగంలో మళ్ళా సందడికన్పించలేదు. ఇపుడు ప్రారంభమయిన దాడి లక్ష్యం సోవియటు బాల్టిక్ దేశాలను త్వరలోనే నాజీచెరనుండి తప్పించి విముక్తి కలిగించడమేనని ఊహించవచ్చు. స్టాలిన్ తన నవంబరు విప్లవదినోత్సవ ఉపన్యాసంలో బాల్టిక్ దేశాలకు విముక్తి త్వరలోనే లభించుతుందని చెప్పాడు. ఆమాటలు నేడు కార్యరూపం దాల్చుతున్నాయనడానికి నెవెల్‌రంగంలోని రెడ్‌ఆర్మీ పురోగమనమే నిదర్శనం.

యుగోస్లావియా పట్ల బ్రిటన్‌వైఖరి

రెడ్‌ఆర్మీ విజయాలు ఆక్రమితయూరప్‌లోని స్వాతంత్ర్యయుద్ధాలను ఉత్సాహపరుస్తున్నాయి. యుగోస్లావియాలో జనరల్ టిటో నాయకత్వాన గెరిల్లా ఉద్యమం నానాటికీ వృద్ధి చెందుతోంది. బల్గేరియాలోని 1500 మంది యువకులు టిటోసైన్యాలలో చేరారు. యుగోస్లావియా భవిష్యత్తును నిర్ణయించగలిగిన హక్కు టిటో సైన్యాలకే కలదని ప్రపంచమంతా గుర్తించక తప్పిందికాదు. ఈడెన్ తన ఉపన్యాసంలో శత్రువులను తీవ్రంగా ప్రతిఘటించుతున్నది టిటోయేనని, అతనికి తాము సహాయంచేస్తున్నామని చెప్పాడు. ఇప్పుడు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాన్ని గుర్తించుతున్నామని ఈడెన్ తిన్నగా చెప్పకపోయినా, ఆదేధోరణి కన్పించుతోంది. యుద్ధానంతరం ప్రజలు తమయిష్టంవచ్చిన ప్రభుత్వాన్ని ఏర్పరుచుకోవచ్చునన్న సూత్రానికి టిటో ప్రభుత్వం అంగీకరించుతోంది. కాబట్టి ఈ ప్రభుత్వం ఏర్పరచడానికి తనకెట్టి అభ్యంతరం లేదని ఈడెన్ తెలియజెప్పాడు.

మాస్కోలోను, టెహరాన్‌లోను జరిగిన చర్చలలో సోవియట్ తెచ్చిన ఒత్తిడి ఫలితంగానే, బ్రిటన్ ఇంతత్వరగా తన పాతపద్ధతిని (ద్రోహి మిహిలోవిచ్‌కు సహాయంచేయడం) మానిందనడానికి ఎట్టి సందేహములేదు. ఇదివరకే బ్రిటిష్‌సైనిక సహాయకవర్గం యుగోస్లోవియాకు వెళ్లింది. ఇపుడు సోవియటు కూడా పంపుతోంది. ఇవి మిలటరీ విషయాలలో తగు సలహానిచ్చి జనరల్ టిటో సాగించుతున్న యుగోస్లావియా స్వాతంత్ర్య పోరాటానికి సహాయపడగలవు.

సోవియట్-జక్ ఒడంబడిక

ఈవారం సోవియట్ - జకోస్లావేకియా ఒడంబడికజరిగింది. ఇది భవిష్యత్ యూరప్ శాంతికిఎంతైనా మేలుచేస్తుంది. మొదటనుంచీ జకోస్లోవేకియా విషయమై సోవియట్ స్నేహభావంతోవుంటూవచ్చింది.హిట్లరుకుదాసోహం అనిమ్యూనిక్‌లో కుట్రలు సల్పే రోజుల్లో సైతం, సోవియట్‌ఒక్కటేజకోస్లోవేకియాకు అండగా నిలబడింది.

ఈ ఒడంబడిక సారాంశం ఏమిటి? జకోస్లోవేకియా స్వాతంత్ర్యాన్ని హరించడానికి మరొక మ్యూనిక్ అసంభవం. ఇప్పటి నాజీ జర్మనీగాని, భవిష్యత్తులోకూడ దురాక్రమణ ఉద్దేశ్యంగల మరే (జర్మను) ప్రభుత్వంగాని సోవియటుపై దండయాత్ర సన్నాహాలు చేయడం అసంభవం. సోవియటుకు వ్యతిరేకంగా యూరప్ దేశాల ఫెడరేషన్‌ఒకటి సృష్టించాలని ఇన్నాళ్లూ నాజీలు, సామ్రాజ్యవాదులూ, అభివృద్ధినిరోధకులూకోరేకోరికకు గొడ్డలిపెట్టు.

ఈ ఒడంబడిక ఎన్నడో జరగవలసింది. బ్రిటిష్ అభివృద్ధి నిరోధకుల అడ్డంకుల మూలం, బెనిస్‌మాస్కో వెళ్ళడం ఆలస్యమయింది. కాని ఇప్పటికైనా ఈఒడంబడిక జరగడం ప్రజాపక్షవిజయమే.

ఈ ఒడంబడికలో పోలండుకూడా చేరడానికి అవకాశం ఇచ్చారు. ఈఒడంబడికలో పోలండు చేరడం తనదేశానికేగాక భవిష్యత్ శాంతికికూడా ఎంతో ఉపయోగకరం. జకోస్లావేకియాను హిట్లరు కప్పగించినరోజుల్లో తానుకూడ జకొస్లావేకియాలోని కొంతభాగం కాజేసింది పోలండు. కాని కొంతకాలంలోనే జకొస్లొకివేయాకు పట్టినగతే తనకుకూడ పట్టింది. ఈ విషయం అది మరచిపోకూడదు.

యుద్ధానికి పూర్వమేగాక యుద్ధ కాలంలో కూడ సోవియటు - జకోస్లావేకియా సంబంధాలు స్నేహపూర్వకంగా ఉన్నాయి. జకోస్లోవేకియా సైనికులతో సోవియట్‌లో రెండు యూనిట్‌లో ఏర్పడ్డాయి. అందులో ఒకటి అప్పుడే రెడ్‌ఆర్మీతోపాటు భుజంభుజం కలిపి యుద్ధరంగంలోకి ఉరికింది. 1943 జనవరి నుండి జక్ సైన్యం జర్మన్లతో సోవియట్ రంగంలో యుద్ధంచేస్తూ, సోవియట్ మన్ననల పొందింది. అనేకమంది జక్‌సైనికులు తమ సాహస కృత్యాలకుగాను సోవియట్ గౌరవపతాకాలను పొందారు. జక్‌స్త్రీలుసైతం సోవియట్ రంగంలో యుద్ధకార్యాలను నిర్వహిస్తున్నారు. ఇలా ప్రస్తుత యుద్ధకాలంలో పెంపొందుతున్న పరస్పర సహకారమే మున్ముందు శాంతికాలంలోకూడా పెంపొందుతుందనడానికి సందేహంలేదు. గత ఏప్రిల్‌లో బెనెస్ చెప్పిన మాటలనే ఇప్పు డింకొకసారి చెప్పడమవసరం. "యూరప్‌లో రష్యాను ఒంటరిగా చేయడంవల్ల ఏర్పడిన అసమాన పరిస్థితియే రెండవ ప్రపంచయుద్ధానికి కారణమయింది. అదే తప్పు మళ్లాచేస్తే మూడవ ప్రపంచయుద్ధం వచ్చినా ఆశ్చర్యంలేదు." ఇది గుర్తించియే బెనెస్ సంధిచేసికొన్నాడు.

—తుమ్మల వెంకటరామయ్య, 20-12-43.

మనరాజకీయాలు

(2 వ పేజీ తరువాయి)భగ్నమౌతాయి. పెద్ద పెట్టునచేసే దండయాత్రతో సమానమైన ప్రమాదం అది.

కస్తూరిబాయిగాంధి అనారోగ్యం

జైల్లో దిటెన్యూగాఉన్న కస్తూరిబాయి గాంధీకి, నవంబరు ఆఖరురోజులలో రెండుసార్లు గుండెజబ్బు తీవ్రరూపం దాల్చినదనీ, యామెను ఎల్లప్పుడూ కనిపెట్టి చూస్తూఉండడానికి ఒకనిపుణుడు అక్కడే ఉన్నాడనీ, అందువల్ల ఆమెఅక్కడ ఉండటమే మంచిదని ప్రభువుల సభలో ఇండియా సహాయ కార్యదర్శి తెలియజేశాడు. సామ్రాజ్యవాదుల నిరంకుశ విధానాని కిది మరొక ఉదాహరణ.

సత్యాగ్రహ కౌన్సిల్ స్థాపన

జాతీయనాయకుల్ని జైళ్ళలోపెట్టి, ప్రతిష్టంభనను కొనసాగించడం దేశరక్షణకెంత ఉపద్రవకరమో బ్రిటిష్ ప్రజాసామాన్యం గ్రహించి, తమ ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడితీసు కొస్తూంటే, మన కాంగ్రెసువాదులు యిక నాయకులు విడుదల కారని నిరాశ చెందుతున్నారు. ఏదో ఒక రూపంలో పోరాటమే తగినమార్గం అనుకొంటున్నారు. నవంబరు ఆఖరు రోజుల్లో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కొందరు కాంగ్రెసువాదులు "అఖిల భారత సత్యాగ్రహ కౌన్సిల్"ను ఏర్పరచినట్లు తెలుస్తోంది. వారిమానిఫెస్టోలో ఒక కార్యక్రమం యిచ్చారు. సాధ్యమైనంత వరకు ఆహార సమస్యా పరిష్కారానికి పనిచేయవద్దని అందులో హెచ్చరించాడు. రైతుల్ని పన్నుల నిరాకరణకు తయారుచేయవలసిందన్నారు. ఆహారపదార్థాలేవీ ప్రభుత్వానికి అమ్మకుండా రైతుల్లో ప్రచారం చేయాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రభుత్వాన్ని బహిరంగంగా వ్యతిరేకించమని ఉద్బోధించారు. ఈ కార్యక్రమానికీ, అరాజక చర్యలకూ, సంబంధంలేనట్లు కనబడినప్పటికీ, ఆచరణలో తప్పక అరాజక చర్యలకు దారితీస్తుంది. ప్రభుత్వానికి రైతులు ధాన్యంఅమ్మకపోతే, ఒకవైపుతిండిదొంగలు బలపడతారు; మరొకవైపు లూటీలు ఎక్కువౌతాయి. పన్నుల నిరాకరణవల్ల ప్రభుత్వం స్తంభించకపోగా, దారుణమైన నిర్బంధ విధానం తాండవమాడుతుంది. ఈ వాతావరణాన్ని జపాన్ ఏజంట్లు చక్కగా ఉపయోగించుకొని, జపాన్ సేనల్ని ఆహ్వానించుతారు. కాబట్టి, కాంగ్రెసు సోదరులు తామీయబోయే కార్యక్రమంలో ఎంతప్రమాదం ఉన్నదో గ్రహించవలసిందని కోరుతున్నాం. దేశంలో భీకరరూపందాల్చిన ఆహారసమస్యను ప్రజా ఐక్యతద్వారా పరిష్కరించమని ప్రార్థిస్తున్నాం.

— కంభంపాటి సత్యనారాయణ

(1వ పేజీ తరువాయి)కోవాలన్న ఉద్దేశంతో గత సంవత్సరం 2 వ తేదీని కాంస్టిటుయంట్ అసెంబ్లీని ఎర్పర్చుకున్నారు. అన్ని జాతుల ప్రతినిధులు కలిసి దీనిని ఎన్నుకున్నారు. 1920 లో యుగోస్లోవియా కాంస్టిట్యుయంటు అసెంబ్లీకి అధ్యక్షుడుగా ఉండిన ఇవాన్‌రీబార్ దీనికి అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. సోవియట్, బ్రిటన్, అమెరికా రాజ్యాల నాయకత్వాన సాగుతున్న ప్రపంచప్రజాస్వాతంత్ర్య పోరాటానికి యుగోస్లావ్ ప్రజలసహకారాన్ని తెలుపుతూ ఈ అసెంబ్లీ ఒక ప్రకటనచేసింది. ద్రోహి మిహైలోవిచ్‌ని ఖండించింది.

అప్పటినుంచి గెరిల్లా దళాల పరపతి ఇంకా హెచ్చుసాగింది. ఇతరదేశాల ప్రజల సానుభూతిని కూడా సంపాదించసాగారు.

ఊరుకుంటే అసలుకే ముప్పువచ్చేలాగుందని, మిత్రరాజ్యాలద్వారా యుగోస్లావియాలో ఐక్యత కుదర్చడానికి పీటర్ తహతహలాడాడు. కాని లాభంలేకపోయింది. ఇంతలో ఇటలీ లొంగిపోయింది. యుగోస్లావియాలోని ఇటలీ సైనికులు వేలకొలదిగ వచ్చి గెరిల్లాలతోచేరారు. యుగొస్లావియాలో నాజీల నెదిరిస్తున్న వారందరికీ సహాయం చేస్తానని పీటర్‌రాజు అనవలసివచ్చింది. అమెరికా, బ్రిటనులు కూడా గెరిల్లాలను గుర్తించి, వారికి ఆయుధసహాయం పంపక తప్పిందికాదు. బ్రిటన్ టిటోదగ్గరకు ఒక మిలిటరీ ప్రతినిధివర్గాన్ని కూడా పంపింది.

కాని, ఈవిధంగా ద్రోహికీ, దేశభక్తునికీ సహాయంచేయడం సమస్యాపరిష్కారం కాజాలదు. ఈ అసహజ పరిస్థితిని అంతమొందించడానికి అన్ని ప్రాంతాలనుండి 140 మంది ప్రజాప్రతినిధులు సమావేశమయి, తాత్కాలిక పార్లమెంటును ఏర్పర్చుకున్నారు. తాత్కాలిక ప్రభుత్వహోదాతోకూడిన ఒకజాతీయవిముక్తి కమిటీనికూడా ఎన్నుకున్నారు. పీటర్‌రాజు తన పాతప్రభుత్వ వర్గాన్ని, మిహైలోవిచ్‌నీ, వదలి, యుగోస్లావియాకు వచ్చి, తమకు రాజుగా ఉండవలసిందని ఈ కమిటీ ఆహ్వానించినట్లు ఒకవార్త. ఈ కమిటీనద్దకు వెళ్ళి, పరిస్థితులను స్వయంగా తెలుసుకోవడంకోసం సోవియట్‌రష్యా ఒక మిలిటరీప్రతినిధివర్గాన్ని పంపుతూంది.

ఈ కమిటీని మిహైలోవిచ్, యుగొస్లావియా ప్రభుత్వవర్గం దుమ్మెత్తిపోస్తున్నారు. కాని, పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. గెరిల్లా ఉద్యమంయొక్క నిజస్వభావం ప్రపంచ ప్రజలందరికీ వెల్లడిఅయింది. రెండేళ్ళనుండి హోరాహోరిగా పోరాడుతూ, నాజీలను ముప్పతిప్పలు పెడుతూవచ్చిన వీరులపై సానుభూతి హెచ్చుపెరిగింది. వారిని ఇక నెవ్వరూ కాదనలేరు. పీటర్‌రాజు వీరిని గుర్తించి, వీరితో చేతులుకలుపుతేనే నిలుస్తాడు. లేకపోతే ఊరు-పేరులేకుండా అంతరించి పోతాడు. 'న్యూస్టేట్సుమన్ అండ్ నేషన్' పత్రిక చేస్తున్న హెచ్చరిక ఇదే.

యుగోస్లావియా స్వాతంత్ర్యయోధుల ఈ అమోఘవిజయం యూరప్‌లోని ఆక్రమిత దేశాల ప్రజలందరికీ, నిరంకుశుల పాదాల కిందపడి నలిగిపోయేవారికందరికీ, ఒకగొప్ప ఆశాజ్యోతి. సోవియట్ విజయపరంపర తరువాత చెప్పతగిన అమోఘఘటన.

పటమట పంపింగు స్కీమును ప్రభుత్వం తీసుకోవాలి

చెరుకే వేయాలని నిర్బంధం ఉండకూడదు

కృష్ణాజిల్లా రైతుసంఘ ప్రధానకార్యదర్శి, కాట్రగడ్డ రాజగోపాలరావుగారు యిలా ప్రకటిస్తున్నారు :

పటమట పంపింగ్‌స్కీము—బెజవాడకు తూర్పున ఏడుమైళ్ళ లోపుగానూ, కృష్ణానదికీ ఏలూరుకాలవకూ మధ్యగానూ ఉన్న — పటమట, యనమలకుదురు, కానూరు, గుణదల, రామవరప్పాడు, ప్రసాదంపాడు మొదలగు గ్రామాలకు నీటివనరులు కల్గించుటకై ఉద్దేశించబడింది.

బందరుకాలవ—రైవస్‌కాలవలకు మధ్య యీ గ్రామాల తాలూకు 5 వేల యకరాల మెట్టభూమి ఉంది. 1900 సంగ్లో సర్వే సెటిల్మెంటు జరిగిననాటినుంచీ, యీ భూమి రెండుకాలవలమధ్య నుండుటవల్ల ఎప్పటికైనా మాగాణి అవుతుందనే ఉద్దేశంతో, రైతాంగం డెల్టాభూములుగా పరిగణిస్తూ, మెట్టపైరులు పండించుకొంటున్నప్పటికీ, రెట్టింపుశిస్తు వసూలుచేస్తున్నారు.

ఈ 43 సంవత్సరాలనుంచికూడ తమభూములను మాగాణి చేసుకోటానికి నీటిసౌకర్యం కల్పించవలసిందంటూ పై గ్రామలవారు ప్రభుత్వానికి పిటీషన్లు పెట్టుకోటం, రాయబారాలు నడపటం జరుగుతూవుంది. "ఇదిగో చేస్తాం, అదిగోచేస్తాం" అంటూ ప్రభుత్వంవారుకూడ కాలయాపన చేస్తూవచ్చారు.

తిరిగి 1943 సెప్టెంబరు 14 వ తేదీన చీఫ్ ఇంజనీరు యనమలకుదురు లాకు తనిఖీకై వచ్చినపుడు, పంపింగ్ స్కీమునైనా వెంటనే మంజూరుచేయవలసిందిగా ఆగ్రామాల రైతులందరూ చెప్పుకున్నారు. ఛీఫ్‌ఇంజనీరు రైతులకు సమాధానం చెపుతూ "ఈస్కీము ను చెరుకుపండించటానికై వుయ్యూరుషుగర్ ఫ్యాక్టరీ వారికి మంజూరుచేశామ"న్నాడు. ఈ మాట వినగానే రైతులు దిగ్భ్రమచెందారు. 43 సంవత్సరాలనుంచి పల్లపుసాగు కవకాశాలు కల్పించవలసిందని కోరుకొంటున్నప్పటికీ, ఏనాటికైనా రాకపోతుందా అని నాటినుంచీ రెట్టిశిస్తులు చెల్లించుకొంటున్నప్పటికీ, రైతులమొర వినిపించుకోకుండా, ఒక కంపెనీకి — చెరుకుకుమాత్రమే నీటిసప్లయి చేయటానికి—సర్వహక్కులతోనూ పంపింగ్ స్కీమును మంజూరుచేయటం రైతులకు ఎక్కువ అసంతృప్తిని కలిగించింది.

యీపంపింగ్‌స్కీముపై కంపెనీకి సర్వాధికారాలు ఇవ్వవద్దనీ, ఆలాయిస్తే తమకు చాల నష్టాలున్నాయనీ, చెరుకుపండిస్తే ప్రస్తుతం వుయ్యూరు ఫ్యాక్టరీ వారిస్తున్న ధరనుబట్టి తమకేమీ గిట్టదనీ, ప్రభుత్వంవారే యీ స్కీమును నిర్వహించాలనీ, అందుకయ్యే ఖర్చంతా తామే భరిస్తామనీ, దీనివల్ల ఏటా 26 వేల రూపాయలు రివెన్యూ ఆదాయం వస్తుందనీ అనేకసార్లు ప్రభుత్వానికి తెలియపర్చుకొన్నారు. కృష్ణాజిల్లా రైతుసంఘం తరపున యీ విషయంలో చీఫ్‌యింజనీరు వద్దకు రాయబారంకూడా వెళ్లాము.

చెరుకు వేయటానికి రైతు లంగీకరించుటలేదు

ఈ స్కీముకు సంబంధించిన గ్రామాల రైతులెవ్వరూ, చెరుకు నిర్బంధంగావేయాలనే షరతుకు అంగీకరించటంలేదు.

కారణాలు:— 1. షుగర్‌ఫ్యాక్టరీ ఈగ్రామాలకు చాల దూరమవటంవల్ల, చెరుకుతోటలలో రైతులకు చాల వ్యయప్రయాసలున్నాయి.

2. ఫ్యాక్టరీవారు చెరుకుకు ప్రస్తుతమిస్తున్న ధర రైతు కేమాత్రమూ గిట్టుబాటు కాదు, ఎందువల్లనంటే - చెరుకుపంట భూమి యొక్క సారాన్ని గుంజివేస్తుంది. యకరానికి 20 టన్నులు చెరుకుపండిన భూమిలో 150 పౌనుల ఫాస్ఫరిక్‌యాసిడ్, 158 పౌ॥ నత్రజని, 44 పౌనుల పొటాష్ తగ్గుతుందని కీ॥ శే॥ యస్. జి. ముఖర్జీగారు "ది హేండ్ బుక్ అఫ్ అగ్రికల్చర్" అనే గ్రంథంలోనూ, వ్యవసాయశాఖకు డిప్యూటీ డైరెక్టరుగాఉండి రిటైరయిన గోటేటి జోగిరాజుగారు "వ్యవసాయశాస్త్రం" అనే పుస్తకంలోనూ, నిరూపించారు. ఈ విషయాన్నే డిసెంబరు 10 వ తేదీన బరోడాలో జరిగిన "ది క్రాప్స్ అండ్ సాయిల్స్ వింగ్ ఆఫ్ ది బోర్డు ఆఫ్ అగ్రికల్చర్ అండ్ యానిమల్ హజ్బెండ్రీ" సమావేశంలోకూడ చెరుకుపండిస్తే, ఎరువులు విరివిగావేసి బలంచేయాలనీ, లేకపోతే వరుసనే కొన్ని సంవత్సరాలు చెరుకు వేస్తే ఆ భూమి నిస్సారమైపోతుందనీ తెలియపర్చారు. అందువల్ల యీ పోయిన సత్తువను తిరిగి భూమికి చేర్చవలెనంటే ఆముదపు పిండి, వేరుశనగపిండి, ఎముకలపొడి మొదలయిన ఎరువులు హెచ్చుగా వేయాలి.

ప్రస్తుతమున్న ధరల్నిబట్టి, ఒక్కొక్క పంటకూ అధమపక్షం 150 రూపాయల ఎరువులైనా కావాలి. ఇదికాక, దుక్కిదున్నుటకూ, విత్తనానికీ, మొక్కవేయుటకూ పైపాటుకూ, కలుపుకూ, ఎరువులు చల్లుటకూ, ఆకు చుట్టుటకూ, కాపలాకూ, కొట్టుటకూ, గుడులు కట్టుటకూ, కూలినాలికి కనీసం 150 రూపాయలైనా కావాలి. వీటికి తోడు 16 మైళ్ళ దూరంలోఉన్న ఫ్యాక్టరీకి చెరుకుతోలాలంటే భరించలేనంత బాధుగౌతుంది. ఇంత వ్యయప్రయాసలుపడి చెరుకువేస్తే వుయ్యూరు షుగర్‌ఫ్యాక్టరీవారి లెఖ్ఖలప్రకారం కొన్ని చోట్ల ఎక్కువపండినా, కొన్నిచోట్ల తక్కువ పండినా, సగటున యకరానికి 21 టన్నులు మాత్రమే చెరుకౌతోంది. ఈ లెఖ్ఖప్రకారం ప్రస్తుతం ఫ్యాక్టరీవారిస్తున్న టన్ను 1కి 16 రూపాయలరేటు రైతుకు ఏమీ గిట్టుబాటు కాదు. వుయ్యూరు షుగర్‌ఫ్యాక్టరీవారికి గత సంవత్సరం మూడులక్షలకుపైగా నికరాదాయం ఉన్నట్టు తెలుస్తోంది. అయినప్పటికీ, నానా అవస్థలూ పడి చెరుకు పండిస్తున్న రైతుకుమాత్రం సక్రమమైనధర యివ్వటం లేదు.

ఇందుచేతనే వుయ్యూరు షుగర్ ఫ్యాక్టరీకి దాపుగావున్న గ్రామాలలో చాలమందిరైతులు ఏయేటి కాయేడు చెరుకు వేయడం తగ్గించి వేస్తున్నారు. 1940-41 సం॥ లో 4600 యకరాల్లో చెరుకువేస్తే 41-42 సం॥లో 1860 యకరాలల్లోను, 42-43 సం॥ లో 1400 యకరాలల్లో మాత్రమే చెరుకువేశారు. చివరకు ఫ్యాక్టరీలో పెద్ద భాగస్వామి అయిన అడుసుమిల్లి గోపాలకృష్ణయ్యగారు కూడా ఫ్యాక్టరీ సమీపంలో తనకు 600 యకరాల భూమి ఉన్నప్పటికీ 60 యకరాల్లో మాత్రమే చెరుకువేస్తున్నాడు. ఫ్యాక్టరీ డైరక్టర్లలో ఒకరైన మండవ వెంకటరత్నంగారికి ఫ్యాక్టరీ సమీపంలోనే 120 యకరాలుంది. అయినా ఆయన 7 ఎకరాల్లో మాత్రమే చెరుకు వేస్తున్నాడు. ఫ్యాక్టరీవారు ప్రస్తుతమిస్తున్న ధరల ప్రకారం చెరుకుపండించడం రైతుకు నష్టదాయకం అన్నవిషయం యీ రెండు ఉదాహరణలవల్లా స్పష్టమౌతోంది. కాబట్టి, పటమట ప్రాంతాల రైతులను చెరుకే వేయమని నిర్బంధించవద్దు. ఆస్కీముకింద ఏపంట పండించు కొంటానికైనా అనుమతి యివ్వాలి. అసలాస్కీమును షుగర్‌ఫ్యాక్టరీకి మాత్రం ఇవ్వరాదు. ప్రభుత్వమే నిర్వహిస్తే, రైతులు ఖర్చంతా భరించటానికి తయారుగా ఉన్నారు.

ఈవిషయాలనే జిల్లాకలెక్టరు, సబ్‌కలెక్టరు, సూపరింటెండింగ్ ఇంజనీరు ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్టుకూడ తెలుస్తోంది. ఈనెల 16 వ తేదీన ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం తరపున మద్రాసు ప్రభుత్వ సలహాదారులైన శాంతి రామమూర్తిగారివద్దకు రాయబారం వెళ్ళినపుడుకూడ యీ విషయాలే తెలియజేయబడ్డాయి. కాన ప్రభుత్వం యీస్కీము విషయంలో పునరాలోచించవలసిఉంటుంది.

1. యీ స్కీమును ప్రభుత్వమే నిర్వహించాలి.

2. చెరుకుపంటకు ప్రోత్సాహమివ్వదలిస్తే, చేనుదగ్గరే చెరుకు కొనాలి.

3. ఏ సంవత్సరాని కాసంవత్సరం చెరుకు ధరనిర్ణయించటానికి రైతులతరపున, ఫ్యాక్టరీ తరపున, ప్రభుత్వం తరపున ఒక్కొక్క ప్రతినిధితో ముగ్గురుకల కమిటీని ఏర్పాటు చేయాలి.

4. ఐదోవంతు భూమిలో చెరుకు వేసినప్పటికీ, మిగతాభూమిలో ఇతరపంటలు పండించుకోటానికి అవకాశాలు కల్గించాలి.

ఈ ప్రకారమైతే రైతుకు యిబ్బందీ ఉండదు. ప్రోత్సాహకరంగా కూడ ఉంటుంది.

కాన ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రైతులకు న్యాయం కలిగించాలి.

చిట్టివలస జ్యూట్ కార్మికసంఘ అధ్యక్షుని నిరంకుశ ప్రవర్తన

జస్టిస్‌పార్టీ అనుచరుడు, చిన్న పెట్టుబడిదారు, అయిన శ్రీ యమ్. ఏ. రెడ్డి నానా పన్నాగాలు పన్ని చిట్టివలస కార్మిక సంఘ అధ్యక్షపదవిని సంపాదించాడు. పదవిలోకి వచ్చిన నాటినుండి, సంఘాన్ని తన ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకోడానికే అతని ప్రియత్నమంతాను. కార్మికుల ఇబ్బ దులను నివారించుటకు ఎలాంటి కృషిలేదు. సంఘ కార్యదర్శి దగ్గర ఉండవలసిన రికార్డులు తన స్వాధీనంలోనే ఉంచుకుంటాడు. కార్మికుల ఆఫీసు కార్మికులకుపయోగపడకుండాచేశాడు. యూనియన్ జనరల్‌బాడీమీటింగులుఏర్పాటు చేసినప్పుడు, తన కొద్ది మంది అనుచరులతో అల్లరిచేస్తూ, కార్మికసమస్యలుచర్చించకుండా, మీటింగు సాగకుండా చేయడం ఇతనికి మామూలయింది.

దరిదాపు నాలుగేండ్ల నుండి కార్మికుల్లో పనిచేస్తూన్న కమ్యూనిస్టుపార్టీ సభ్యులను తొలగించి, తనఆటలకు అడ్డులేకుండా చేసుకోడానికి పన్నాగాలు ప్రారంభించాడు. ముఖ్యంగా యూనియన్ కార్యదర్శి అయిన కామ్రేడ్ విజయకుమారుని ఆపదవిలోనుంచి తీసివేయాలను కున్నాడు. నవంబరు ఆఖరు వారంలో జరిగిన జనరల్‌బాడీ మీటింగులో ఇతనిని తొలగించాలని తీర్మానం పెట్టాడు. కార్మికులంతా ఆతీర్మానాన్ని ఎదుర్కొన్నారు. అయినా, ఓటింగుతీసుకోకుండా, తీర్మానం ప్యాసయిందని అరిచి, సభను ముగించి వెళ్ళిపోయాడు. ఈ దౌర్జన్యాన్ని నిరసిస్తూ కార్మికులు లేబరుడిపార్టుమెంటుకు పిటీషన్ పంపుతున్నారు.

జూటుపరిశ్రమలో అధికోత్పత్తి జరుగవలసిన నేటి పరిస్థితుల్లో, ఇతని ప్రవర్తన కార్మికుల్లో అశాంతి కలిగించి, పరిశ్రమను కుంటుపరచగలదు. అంతేకాదు. కార్మికుల సంఘశక్తికే దెబ్బతగులుతుంది. కార్మికులు నూటికి నూరుమంది సంఘంలోచేరి ఇతని పన్నాగాలను అరికట్టాలి. సంఘశక్తితో తమ న్యాయమైన కోర్కెలను నెరవేర్చుకోవాలి.

★

ధవళేశ్వరం పంట్ పనివారలు

పంటులు మధ్యవర్తి కంట్రాక్టరుకుయిచ్చి కార్మికులకు యిబ్బంది కలుగచేయకూడదని, పంటులపై పని పి. డబ్ల్యు. డిపార్టుమెంటు తిన్నగా కార్మికులకే యివ్వాలని, వెనక యీ పద్ధతి అమలులోనున్నదనీ, తెలియజేస్తూ, ధవళేశ్వరం పంటుపనివారల యూనియన్ తరపున కామ్రేడ్ యమ్. వి. వీరయ్య ధవళేశ్వరము యింజనీరుకు రాయబారము జరిపారు. (పంటులనగా రాళ్లుమోసే పడవలు)

★ ★ ★

ప్రెస్ పనివారల దినోత్సవం జరపాలి

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కౌన్సిలు రాష్ట్రంలోని కార్మికసంఘాలకు యీ దిగువ హెచ్చరిక చేస్తూంది.

జనవరి 2 వ తేదీని, అన్ని సంఘాలు ఆంధ్రరాష్ట్ర ప్రెస్‌పనివారల దినోత్సవం జరపాలి. కాగితము, సిరా, సప్లయిలేక అనేక ప్రెస్‌లు ఆగిపోయి, కార్మికులు నిరుద్యోగులగుచున్నారు. దీనిమూలంగా కార్మికుల జీవితానికి నష్టమేగాకుండా, ప్రజల విజ్ఞానాభివృద్ధికి ఆటంకం కలుగుతుంది. అన్నిచోట్ల ప్రెస్ పనివారలు సంఘములో నూటికినూరుమంది చేరి, తమ హక్కులను నిలబెట్టుకోవాలి. కార్మికులకు ఉద్యోగములు, కనీస జీతములు, కరువుభత్యం, చౌకడిపోలకొరకు ఆందోళన చెయ్యాలి. అన్ని ప్రాంతాలలో నిరుద్యోగులసంఖ్య తీసుకొని, పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిలుద్వారా, ప్రెస్‌పనివారల సంఘములద్వారా, ప్రెస్‌లలో పనులులేనిచోట్ల వేరే ఉద్యోగము ఏర్పాటు చెయాలని ప్రభుత్వానికి తెలియజెయ్యాలి. ప్రెస్‌పనివారల దినోత్సవంలో సంఘబలము వృద్ధిచేసుకొనుటకు కార్మికులు పాటుబడాలి.

మోసపోకండి!

కొందరు పుస్తకాల వర్తకులు "ప్రజాశక్తి" ప్రచురణలను దొంగచాటుగాకొని, ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు. "ప్రజాశక్తి" ప్రచురణలు వాటిమీద అచ్చువేయబడిన వెలకుతప్ప ఎక్కువ ధరకు అమ్మేదానికి మేం బాధ్యులముకాము. మా ఏజెంట్లు ఎవరూ అలా ఎక్కువధరలకు అమ్మరు, అమ్మకూడదు. చదువరులట్టి మోసంలో పడవద్దని హెచ్చరిస్తున్నాము.

మేనేజరు ప్రచురణశాఖ,
ప్రజాశక్తి కార్యాలయం.

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet - Bezwada.

END OF ISSUE